జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ ఆదివారం 16 ఆగస్టు 2026 సంపుటి : 01 సంచిక :213 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 'వికసిత్ భారత్' వైపు అడుగులు



- ఎర్రకోటపై ఎగిరిన మువ్వన్నెల జెండా
- స్వదేశీ పరిజ్ఞానం, సాంస్కృతిక వైభవంతో సాగిన 80వ స్వాతంత్ర్య వేడుకలు
- ఎర్రకోటపై వరుసగా 13వ సారి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన మోదీ
- 105 ఎంఎం లైట్ గన్స్‌తో 21 తుపాకుల వందనం..
- 'వందేమాతరం' ప్రత్యేక ఆలాపన
- సరస్సుల పేర్లతో అతిథుల బ్లాకులు.. 5 వేల మందికి ప్రత్యేక ఆహ్వానం
- సంప్రదాయ దుస్తుల్లో 1,500 మంది కళాకారుల రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు



**న్యూఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వేదికగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. జాతీయ గేయం 'వందేమాతరం' రూపుదిద్దుకుని 150 ఏళ్లు పూర్తవుతున్న శుభతరుణంలో ఈ ఏడాది వేడుకలు ప్రత్యేక చారిత్రక స్ఫూర్తిని సంతరించుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా 13వసారి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాలు మరియు ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతం 'జనగణమన'తో - మిగతా3లో



## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ పాత్ర

- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ

**కాకినాడ**

బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## జెన్-జీ, జెన్-ఆల్ఫా లేబుళ్లు పాశ్చాత్య ధోరణి



- మన బిడ్డలను కొడుకులు, కూతుళ్లు అని పిలుద్దాం : అసోం సీఎం హిమంత
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన హిమంత బిశ్వ శర్మ
- జెన్-జీ, జెన్-ఆల్ఫా వంటివి యూరోపియన్ సంస్కృతి నుంచి వచ్చాయని వెల్లడి
- యువత పాశ్చాత్య భావనల ప్రభావంలో పడొద్దని హితవు



## ప్రజాస్వామ్య విలువలకు పునరంకితం కావాలి

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్
- ప్రజాస్వామ్య సూత్రాలకు పునరంకితం కావాలని పిలుపు
- స్వాతంత్ర్య సమరయోధుల నుంచి స్ఫూర్తి పొందాలని సూచన
- ఉజ్వల, సమ్మిళిత భారతదేశం కోసం కృషి చేద్దామన్న మాజీ సీఎం

# 2029 నాటికి అందరికీ ఇళ్లు

- మన చేతిలో జాతీయ జెండా ఉండాలి
- గుండెల్లో బలమైన అజెండా ఉండాలి
- రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలు
- జాతీయజెండాను ఎగురవేసిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

మన చేతిలో జాతీయ జెండా ఉండాలి, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలుగెత్తి చాటారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగురవేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాలు - మిగతా3లో



## శబరిమలలో చింగం మాస పూజల కలకల

- నేడు సాయంత్రం తెరుచుకోనున్న ఆలయ ద్వారాలు
- మలయాళ నూతన సంవత్సరం వేళ అయ్యప్ప స్వామి దివ్య దర్శనం..
- 21 వరకు ప్రత్యేక పూజలు, విస్తృత ఏర్పాట్లు చేసిన దేవస్థానం బోర్డు

## 'విశ్వగురు' లక్ష్యానికి శత్రు శక్తుల విఘాతం

- మోహన్ భగవత్ హెచ్చరిక
- స్వాతంత్ర్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత
- నాగ్‌పూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర స్థానంలో మువ్వన్నెల పతాకావిష్కరణ..
- స్వేచ్ఛను కాపాడుకోవడమే అసలైన విధి



# 80వ స్వాతంత్ర్య వేడుకల్లో కూనవరం జనసేన నాయకుల సందడి



కూనవరం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం





**దేశం కోసం నిలబడే యువత కావాలి.. పవన్ కళ్యాణ్ పిలుపు**

**కూనవరం: ఆగస్టు 15. ప్రజాజ్యోతి** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కూనవరం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో జనసేన మండల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత గ్రంథాలయంలో వైస్ ఎంపీపీ బందారు సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం టేకులబోరులోని జూనియర్ కళాశాల, మండల విద్యాశాఖ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ సచివాలయం, పశుసంరక్షణ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం లభించింద న్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో ప్రజల జీవన విధానంలో ఎంతో మార్పు వచ్చిందని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువతకు చేసిన దిశానిర్దేశాన్ని నాయకులు ప్రస్తావించారు. ఓటును డబ్బుకు అమ్ముకోకుండా ప్రశ్నించే యువతగా ఎదగాలని, తప్పుడు సమాచారానికి తమ ఆలోచనలను అమ్ముకోవద్దని, ద్వేషానికి భవిష్యత్తును అప్పగించవద్దని పవన్ కళ్యాణ్ ఇచ్చిన సందేశాన్ని యువత ఆచరించాలని పిలుపునిచ్చారు. యువత బాధ్యతగా వ్యవహరిస్తే వికసిత్ భారత్ లక్ష్యాన్ని త్వరగా సాధించగలమన్నారు. కార్యక్రమాల్లో జనసేన మండల నాయకులు హేమంత్ మల్లంపల్లి, బద్రి బుడుగుల, సాంబ బందారు, వినయ్ మచ్చా, నరేంద్ర దాసురి, శ్రీరామ్ పోతునూరి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## హోలహర్వి మండలంలో 42 అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీ

**26 ఎస్జీటీ, 16 స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు గ్రీన్ సిగ్నల్**

**ఈ నెల 21 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఎంఈఓ లు ఈరన్న, శ్రీనివాస్ రెడ్డి**



**హోలహర్వి మండలం ఆగస్టు 15, ప్రజా జ్యోతి:-**మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ స్థానాల్లో తాత్కాలికంగా 42 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించుకు నేందుకు విద్యాశాఖ అనుమతినిచ్చిందని మండల విద్యాశాఖ అధికారులు ( యంఇఓ)లు ఈరన్న ,శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం వారు స్థానిక ఎంఈఓ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

**ఖాళీల వివరాలు:**

ఎస్జీటీ ( ఎస్ జి టి ) 26 పోస్టులు

**స్కూల్ అసిస్టెంట్ ( ఎస్ ఎ):** 16 పోస్టులు పాఠశాలలు వారీగా ఉన్న ఖాళీల జాబితాను హోలహర్వి ఎంఈఓ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు తెలిపారు. డీఈడీ , బీఈడీ పూర్తి చేసిన స్థానిక అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 21-08-2026 లోపు హోలహర్వి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలు, అర్హతలు, నిబంధనల కొరకు నేరుగా ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు కోరారు..

## మోతుగూడెం డీఏవీ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మోతుగూడెం ఆగస్టు 15. ప్రజా జ్యోతి** మోతుగూడెం డీఏవీ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యా యులు కె. పణికుమార్ ఆధ్వర్యంలో కను విందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ఎల్ఎంసీ చైర్మన్ సి. వెంకట రాజారావు, ఎస్ఈ చిన్న కామేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అలాగే స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఎల్ఎంసీ చైర్మన్ సి. వెంకట రాజారావు మాట్లాడుతూ.. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకువచ్చారని అభినందించారు. 2026--27 విద్యా సంవత్సరంలోనూ అదే స్ఫూర్తితో పదో తరగతి ఫలితాల్లో మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, నేటి విద్యార్థులు కష్టపడి చదువుకుని భవిష్యత్ సమాజంలో తమ కర్తవ్యాన్ని గుర్తించి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశానికి, తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన సుహానా నేచురల్ పవర్ సిస్టం

**.ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**తాళ్లపూడి ఆగస్టు 15 ,ప్రజాజ్యోతి న్యూస్** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి మండలంలోని సుహానా నేచరల్ పవర్ సిస్టమ్స్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాళ్లపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాప్-3 విద్యార్థులను ఘనంగా సత్కరించి 21000/ వేల రూపాయల నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ప్రథమ స్థానం: ?10,000, ద్వితీయ స్థానం: ?5,000, తృతీయ స్థానం: ?3,000, అదేవిధంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని షేక్ షిఫా కి ?3000 మరియు మమెంటో అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహించడం, వారి ఉన్నత విద్యకు అండగా నిలిచిన సుహానా నేచర్ పవర్ సిస్టం సభ్యులను అభినందించారు. దేశభక్తి విద్యకు ప్రోత్సాహం సమాజ అభివృద్ధి బాధ్యతగా భావిస్తున్నామని సుహానా నేచురల్ పవర్ సిస్టం అధినేత షేక్ షాబీర్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ రావు, కొవ్వూరు, చాగల్లు మానవతా చైర్మన్ జుజ్జవరపు ప్రసాద్ చౌదరి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉడతా వీరేంద్ర, ఏ ఎస్ ఓ జోడాల వెంకటేశ్వరరావు, జద్దు శ్రీనివాస్, షేక్ రజాక్, సర్దార్, పాపాసాహెబ్, భాషా, జిలాని, తదితరులు పాల్గొన్నారు

## వేలేరుపాడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వేలేరుపాడు : 15 ఆగస్ట్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేలేరుపాడు మండల వ్యాప్తంగా మువ్వన్నెల జండాలు రెప రెప లాడాయి, మండలంలోని ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, ఎమ్ ఈ వో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, కస్తూర్భా, ఆశ్రమ పాఠశాలలు మరియు ప్రైమరీ పాఠశాలలు అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో, మరియు మండలంలోని తొమ్మిది గ్రామ సచివాలయల్లో, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జండాను ఎగురవేశారు, ఈకార్యక్రమం లో అధికారులు, నాయకులు మాట్లాడుతూ ఎన్నో ప్రాణత్యాగాల వల్ల మనకు ఈ స్వాతంత్ర్యం వచ్చిందని, ఎంతోమంది త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యశ్రీ అని,స్వాతంత్ర్య దేశంలో స్వేచ్ఛావాయు వులు పీల్చుకోవడం వెనుక చాలా మంది సమర యోధుల ప్రాణ త్యాగాలు ఉన్నాయని అన్నారు, ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన మునిగేల రమ్య, సోడే జస్వంత్ కు స్థానిక వ్యాపారస్తులు అయిన స్వర్గీయ కొల్లూరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి భార్య మధుసూదన మరియు కుమారులు సత్యనారాయణ, గౌరి శంకర్, శ్రీనివాసరావు, భాస్కరరావులు ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థినికి 5000/ ద్వితీయ స్థానం వచ్చిన వారికీ 3000/ లను బహుమతి గా ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ సురేంద్ర, , ఎస్ ఐ నవీన్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, చంటి, వంశీ, కిరణ్ నాయుడు, తెలుగుదేశం నాయకులు కట్టం రాంబాబు, ముత్యాలరావు, సలీమ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**దువ్వూరు,ఆగస్టు15(ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒక ప్రకటనలో ఎంఈఓ రమణయ్య తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్జిటి ఉర్దూ -- 4 పోస్టులు,ఎస్జిటి తెలుగు -- 1 పోస్టు, స్కూల్ అసిస్టెంట్ ( ఎస్ఏ ) బయోలాజికల్ సైన్స్ -- 1 పోస్టు ఖాళీగా ఉన్నాయిఉర్దూ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతిలో ఉర్దూ మీడియంలో చదివి ఉండాలి. అలాగే 10వ తరగతిలో ఉర్దూ సబ్జెక్టును తప్పనిసరిగా చదివి ఉండాలి.ఎస్జిటి తెలుగు పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలతో పాటు టెట్ అర్హత కలిగి ఉండాలి.స్కూల్ అసిస్టెంట్ (రూా) బయోలాజికల్ సైన్స్ పోస్టుకు బి.ఈడి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను దువ్వూరు ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ కు సమర్పించాలి.మరిన్ని వివరాల కోసం 9908942988 నంబర్‌ను సంప్రదించాలని.అర్హత కలిగిన అభ్యర్థులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు రమణయ్య, భాస్కర్ కోరారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునికి 10000 రూ స్కూల్ అసిస్టెంట్ కు 12000 రూ గౌరవ వేతనం ఉంటుంది అడ్మిషన్ కు 19/8/2026 తేది చివరి గడువు అని తెలిపారు.

## శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం నందు డిప్యూటీ కమిషనర్ కే.వాణి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కౌతాళం ఆగస్టు 15 ప్రజాజ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి వార్ల దేవస్థానం ఉరుకుంద నందు శనివారం రోజున 80వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొనియున్నారు.

## సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఏడుగురాళ్లపల్లి క్యాంపులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పతాకావిష్కరణ చేసిన సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఇన్స్పెక్టర్ పనుగంటి నికాయల్**



**చింతూరు ఆగస్టు 15 ప్రజా జ్యోతి** సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఏడుగురాళ్లపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ పనుగంటి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వాతంత్ర సమరయోధుల గురించి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమం కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటం మాత్రమే కాదని ప్రజాస్వామ్య సమానత్వం సామాజిక న్యాయం లౌకికత రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం జరిగిన మహోద్యమము అని పేర్కొన్నారు భారత స్వతంత్రంలో అణగారిన వర్గాలు గిరిజనులు పోషించిన కీలక పాత్రను గుర్తు చేసుకున్నారు దేశ స్వతంత్రాన్ని సాధించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తి అని ప్రతి పౌరుడు సమాన హక్కులు గౌరవం న్యాయం అందే భారత దేశ నిర్మాణానికి కృషి చేయాలని వందేమాతరం జనగణమన గీతాలను ఆలపించి జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు అనంతరం ఏడుగురాళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు స్వీట్స్ పంచినారు కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ఎంవి స్వామి జవానులు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రం అందుకున్న దువ్వూరు ఎస్ ధనుంజయుడు




**దువ్వూరు,ఆగస్టు15 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ధనుంజయుడు ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రం లభించింది. శనివారం కడప పట్టణం లో ఎస్పీ గ్రౌండ్లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు శాఖ మంత్రివర్యులు బి.సి. జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్,జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాధ్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ధనుంజయుడు మాట్లాడుతూ.. అవార్డు రావడంతో తనపై మరింత ఉద్యోగ బాధ్యత పెరిగిందన్నారు.ఇకపై కూడా అంకితభావంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## హోలహర్వి మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ**

**జాతీయ జెండాకు వందనం సమర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**




**హోలహర్వి ఆగస్టు 15, ప్రజా జ్యోతి:-** హోలహర్వి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా, దేశభక్తి ఉట్టిపడేలా జరిగాయి. మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), పోలీస్ స్టేషన్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ జెండాలను ఆవిష్కరించి మువ్వన్నెల పతాకానికి వందనం సమర్పించారు.

**కార్యాలయాల వారీగా పతాకావిష్కరణలు.**

**తహశీల్దార్ కార్యాలయం:** తహశీల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయం: ఎంపీడీఓ వరలక్ష్మి జెండాను ఎగురవేసి సిబ్బందికి శుభా కాంక్షలు తెలిపారు.

**ప్రభుత్వ ఆసుపత్రి:** వైద్యాధికారి డాక్టర్ తిమ్మన్న ఆధ్వర్యంలో పతాకావిష్కరణ నిర్వహించి, **రోగులకు పౌష్టికాహార పంపిణీ చేశారు. పోలీస్ స్టేషన్:** ఎస్ఐ ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.లిప్రభుత్వ ఉన్నత పాఠశాల: స్థానిక హైస్కూల్‌లో మండల విద్యాశాఖ అధికారి (యంఇఓ) ఈరన్న ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు , విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**పోడూరు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 15.** కవటం గ్రామంలో పరకాల ట్రస్ట్ భవన వద్ద పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్య మోహన్, ట్రెజరర్ పరకాల రాజేశ్వరరావు లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ పతాకాన్ని డాక్టర్ పోడూరు కృష్ణమూర్తి ఆవిష్కరించారు. జండా వందనం విద్యార్థుల దేశభక్తి గీతాలు అలాపించారు. అనంతరం విద్యార్థులకు పరకాల ట్రస్ట్ స్థానిక ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీమన్నారాయణ చేతుల మీదుగా నోట్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోడూరు లోని భవిత స్కూలుకు సుమారుగా 25 వేల విలువైన కంప్యూటర్ ను పరకాల ట్రస్ట్ బహుకరించారు. కవిటం గ్రామంలోని ఎంపీపీ స్కూలుకు రూ 10 వేల విలువైన 5 సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు. భవిత స్కూలుకు గతంలో పరకాల ట్రస్ట్ తరఫున ప్రింటర్, క్రీడా సామాగ్రి బహుకరించినట్లు తెలిపారు. పరకాల ట్రస్ట్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని సూర్య మోహన్, రాజేశ్వరరావు తెలిపారు. మాజీ సర్పంచ్ కర్రీ వెంకటరెడ్డి, వెలగల వెంకటరెడ్డి, బూరబత్తుల రాంబాబు, తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# ఎటపాక స్వర్ణ గ్రామ సచివాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్, టిడిపి శ్రేణులు**


టీడీపీ సీనియర్ నేత మువ్వా శ్రీనివాస్


80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న టీడీపీ సీనియర్ నేత మువ్వా శ్రీనివాస్

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల కేంద్రంలోని స్వర్ణ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో, ప్రత్యేక అధికారి విజయ్ దత్తు, టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వ ర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణా లను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలి ంగానే 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అతి థులు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆద ర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాల ని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్, పీసా చట్టం సభ్యులు సోయం శు క్రం, టీడీపీ నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, ఎటపాక గ్రామ టీడీపీ జనరల్ సెక్రటరీ అనుగోజు మురళి, బీసీ సెల్ నాయకులు గోసుల వీర్రాజు, దాడి రమేష్, సగుర్తి ప్రసాద్, అంకమరెడ్డి రమేష్, బీజేపీ నాయకులు మూడే సతీష్, స్వర్ణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం కాలనీలో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

-ఘనంగా జాతీయ పతాకావిష్కరణ
-దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు
-సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం
-ఎస్ఎంసీ చైర్మన్ పిడియాల మోహన్‌రావు


గన్నవరం కాలనీ ఎంపీపీ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఎంసీ చైర్మన్ పిడియాల మోహన్‌రావు,


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేశభక్తి ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేశభక్తి వేషధారణలో అలరించిన విద్యార్థులు

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక (ఎంపీపీ) పాఠశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్ పిడియాల మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుక ున్నాయి. చిన్నారులు భారత స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ పిడియాల మోహన్‌రావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చా రు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుస్మిత, గన్నవరం పోస్టుమాస్టర్ చిలుకూరి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికే యులు షేక్ షబీర్, అంగన్‌వాడీ కార్యకర్త విజయకుమారి, గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.


# గుండాల పినపల్లి హైస్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సమరయోధుల త్యాగాలను స్మరించిన ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**
**విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలి**


గుండాల పినపల్లి హైస్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
జాతీయ పతాకానికి వందనం – స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించిన ఎంపిటిసి
విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తితో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపు
గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి తో పాటు ఎస్.ఎమ్.సీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పినపల్లి హైస్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరై జాతీయ పతాకానికి వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రా మం దేశ చరిత్రలో అత్యంత కీలకమైన, స్ఫూర్తిదాయకమైన ఘట్టమని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీ లక్ష్మీబాయి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, సరోజినీ నాయుడు తదితరులు సాగిం చిన పోరాటాలను ఆయన వివరించారు. బ్రిటిష్ పాలకులు భారతదేశ సంపదను, ముడిసరుకును తరలించడంతో పాటు ప్రజల మధ్య విభేదాలను సృష్టించి ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నించారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందన్నారు. స్వాతంత్ర్య సమ రయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులపై ఉందని వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. చదువు కేవలం మార్కులు సాధించడానికి మాత్రమే కాకుండా క్రమశిక్షణ, దేశభక్తి, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు తమ గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎంసీ చైర్మన్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ముత్యం సురేష్ గౌడ్, రాసాల నరసింహారావు, పేరాల శీను, వీసా కమిటీ ఇర్పా అజయ్, అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, నూతలపాటి సుధాకర్, ముక్కు కల్పన, పంచాయతీ కార్యదర్శి, ఎస్ఎంసీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో నేత్రాలయం ఉచిత కంటి పరీక్షలు.



**పాలకొల్లు: ప్రజాజ్యోతి ఆగష్టు 15.** పాలకొల్లు పట్టణంలోని నేత్రాలయం వారి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. నేత్రాలయంలో నేత్ర వైద్యులు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎ ఐ యస్ యఫ్ జిల్లా అధ్యక్షురాలు కె. యామిని దేవి శ్రీ మాట్లాడుతూ కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనదని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని యామిని దేవి శ్రీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కేవలం జాతీయ స్ఫూర్తితో జరుపుకోవడమే కాకుండా, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఉచిత కంటి పరీక్షల వంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. నేత్రాలయం యాజమాన్యం మరియు వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో నేత్రాలయం వైద్యులు బాబు అరుణ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర శబరిమలైలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**శంఖవరం ఆగస్టు 15 (ప్రజాజ్యోతి న్యూస్)** ఆంధ్ర శబరిమలైలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర శబరిమల ధర్మకర్త, గురుస్వామి కుసుమంచి శ్రీనివాసరావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. భక్తులు, ఆలయ సిబ్బంది, స్థానికులు పాల్గొని జాతీయ సమైక్యతను చాటారు, కార్యక్రమంలో కూసుమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఆంధ్ర శబరిమలైలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జాతీయ పర్వదినాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, శాంతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు.

## సీపీఎం కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కూనవరం: ఆగస్టు 15, ప్రజా జ్యోతి** కూనవరం మండల సీపీఎం ప్రధాన కార్యాలయం మార్త శ్రీరామమూర్తి భవన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అనేక కులాలు, మతాలు, భిన్న వర్గాలకు చెందిన ప్రజలు సోదరభావంతో ఐక్యంగా సాగించిన వీరోచిత పోరాటాలు, చేసిన ప్రాణత్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. ఆనాడు ప్రజల్లో ఉన్న ఐక్యత, దేశభక్తి స్ఫూర్తిని నేటికీ కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, బుడుగుల బద్రి, వైసీపీ రాష్ట్ర నాయకులు ఆవుల మరియదాసు, సీపీఐ నాయకులు జుత్తుక సూర్యచంద్రరావు, ఎంపీటీసీలు అమ్మాజీ, జయసుధ, మాజీ సర్పంచ్ మడకం నాగమణి, మండల మహిళా నాయకురాలు సుధారాణి, మండల కమిటీ సభ్యులు తాలూరు శ్రీనివాసరావు, మడం బాబురావు, పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు, సీనియర్ నాయకులు తెలగని నాగరాజు, నోముల సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నక్కలదిన్నె పిహెచ్ సి డాక్టర్ పి.ఓబులేసు ప్రతిభకు జిల్లా అవార్డు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కడప జిల్లా చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి.ఓబులేసు గారికి కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ గారి చేతుల మీదుగా 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని జాతీయ కార్యక్రమాలలో ప్రథమ స్థానంలో మరి ముఖ్యంగా యన్ సి డి సి డి, ఆర్ బి ఎస్ కె, ఎన్ వి బి డి సి పి, వ్యాధినిరోధక టీకాలను నిర్వహించడంలో పాఠశాల ఆరోగ్య విషయంలో, డిపిటి, యం ఆర్, అలాగే నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉండే అన్ని గ్రామాల ప్రజలకు వైద్య సేవలు,చికిత్సలు, అందుతున్న తీరును, జిల్లాలో నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదటి స్థానంలో వచ్చేదానికి కృషి చేసి సఫలీకృతం చేసిన డాక్టర్ పి.ఓబులేసు గారిని అవార్డు కు ఎంపిక చేసి డియం హెచ్ ఓ డాక్టర్ పి.యుగంధర్ గారి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.. ఈ సందర్భంగా నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టరు కావ్య మాధురి,ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, డిప్యూటి హెచ్ ఈ ఓ జయ ప్రకాశ్,సూపర్ వైజర్స్ ప్రసాద్ భవానీ,సీనియర్ అసిస్టెంట్ బాబు, యం ఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రజలు డాక్టర్ పి.ఓబులేసు గారికి అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు.

## స్వతంత్ర మహనీయులు త్యాగాలను మరువద్దు..

**మాధురిస్కూల్ చైర్మన్ కడారి తమ్మయ్యనాయుడు**



**శంఖవరం:ఆగస్టు 15,(ప్రజాజ్యోతి న్యూస్)** స్వతంత్ర మహనీయులు త్యాగాలను మరువద్దని మాధురి స్కూల్ చైర్మన్ కడారి తమ్మయ్యనాయుడు అన్నారు మాధురి స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కడారి తమ్మయ్య నాయుడు, డైరెక్టర్ సీతాదేవి పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కడారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ సీతాదేవి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, అడపా అదినారాయణ ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావుకు ప్రశంసా పత్రం

**కడప, ఆగస్టు 15, 2026:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వైఎస్ఆర్ కడప జిల్లాలో 2025--26 సంవత్సరంలో విశిష్ట సేవలు, అత్యుత్తమ పనితీరు మరియు విలువైన సేవలకు గుర్తింపుగా చెన్నూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బి. కిరణ్ మోహన్ రావుకు ప్రశంసా పత్రం అందజేశారు.కడపలో 15-08-2026న ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు మౌలిక సదుపాయాల పెట్టుబడుల శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి గారు మరియు వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ డా. శ్రీధర్ చెరుకూరి, ఐ.ఏ.ఎస్. గారి సమక్షంలో ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.చెన్నూరు మండలంలో పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు, స్వచ్ఛ పథం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలకు మెరుగైన సేవలందించడం తదితర అంశాల్లో సమర్థవంతమైన పర్యవేక్షణ, సమన్వయం మరియు నిరంతర కృషికి ఈ గుర్తింపు లభించింది.ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ మరియు పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో మండల




స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పనిచేయడం ద్వారా చెన్నూరు మండలానికి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా స్వచ్ఛత, పారిశుధ్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం, ప్రజల భాగస్వామ్యం మరియు ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన కార్యక్రమాలు మండల అభివృద్ధికి దోహదపడ్డాయి.ఈ సందర్భంగా ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తు లో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మరింత ఉత్సాహంతో పనిచేస్తానని పేర్కొన్నారు. తనకు లభించిన ఈ గుర్తింపు వ్యక్తిగతంగా తనకు మాత్రమే కాకుండా చెన్నూరు మండలంలోని అధికారులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగుల సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందుకున్న ఈ ప్రశంసా పత్రం చెన్నూరు మండల అభివృద్ధి, పారిశుధ్యం మరియు ప్రజాసేవలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్ఫూర్తినిస్తుందని ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావు పేర్కొన్నారు.

--- ఎంపీడీఓ కార్యాలయం, చెన్నూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా

# మర్రిగూడెంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శనకు విశేష స్పందన.. తిరంగా ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

**కూనవరం ఆగస్టు 15, ప్రజా జ్యోతి కూనవరం:** మండలంలోని మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు యస్. వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ముందుగా విద్యార్థులు గ్రామంలో తిరంగా ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యాయామ ఉపాధ్యాయులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, అనిల్ కుమార్, భవాని, సీత, శాంతి, కాళేశ్వరరావు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిన మహనీయుల త్యాగాలు మనకుస్ఫూర్తి!..

**భారతదేశ అభివృద్ధికి కట్టుబడి ఉండాలి!..**

**నూతనపోలీస్ స్టేషన్ ఆవరణలో!..**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో!..**

**స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ ఎస్.డి సాధిక్!..**

**వి.ఆర్.పురం,ఆగస్టు 15(ప్రజాజ్యోతి ప్రతినిధి)**దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినమహనీయల త్యాగాలు మనకు స్ఫూర్తి,. మనదేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరం కట్టుబడి విధివిధానాలను అమలుచేస్తూ విధులు నిర్వహిద్దామని, వరరామచంద్రాపురం, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.డి సాధిక్,స్పష్టం చేశారు.శనివారం,80 స్వాతంత్ర్యయ దినోత్సవ వేడుకలను నూతనపోలీస్ స్టేషన్, ఆవరణలో విద్యార్థినీ విద్యార్థుల, నడుమ ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రమ శిక్షణ సమన్వయంతో "పోలీస్ కవాత్," నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశస్వేచ్ఛ, సార్వ భౌమత్వ రక్షణ కోసం త్యాగం చేసిన అమర వీరుల త్యాగాలను గౌరవంగా స్మరించుకునే మహోన్నతమైన పర్వదినంమని సూచించారు.రాజ్యాంగ విలువలను కాపాడుతూ, దేశ సమగ్రతకు సమాజ సేవకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో అభివృద్ధి సంకల్పంతో దేశంకోసం, ప్రజలకోసం, నిరంతరం కృషిచేద్దామని పేర్కొన్నారు. త్యాగాలచరిత్రను శాస్వితంగా భావితరాలకు బలమైన భారతాన్ని అందిద్దామని కోరారు. మనదేశం, మన బాధ్యత, స్వేచ్ఛగా జీవించేందుకు పోరాడిన మహనీయులను ఒక్కసారి మననంచేసుకుందామని పేర్కొన్నారు.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రతీఒక్క సమరయోధుడుకి



సలాం అంటూ ఆయన ప్రతిజ్ఞ చేశారు.దేశ పురోగతికి మనందరం కృషి చేయాలని, త్రివర్ణం మనఐక్యత, మనధైర్యం, శాంతికి ప్రతీకని ఆయన సూచించారు. జాతిమతబేదాలు లేని స్వచ్ఛసమాజ కల సాకారం అవ్వాలని కోరుకుందాంమని ఆయన సూచించారు.200ఏళ్ళపాటు జరిగిన అనేక పోరాటాల ఫలితంగా భారత దేశానికి, మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఆయన వివరించారు.అలాగే స్వాతంత్ర్యశ్రీ అనగా రాజకీయ, ఆర్థిక,సామాజికస్వేచ్ఛ,ఈ మూడుఉంటేనే నిజమైన స్వాతంత్ర్యశ్రీమని చెప్పారు.అద్భుతమైన భారతదేశ నిర్మాణం చేద్దామంటూ ఆయన కోరారు.

**మండల కేంద్రంలో!..**

శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని,స్పష్టం చేశారు.ప్రజలకు నిత్యంఅందుబాటులో ఉంటామని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా ఉంటామని, విధి నిర్వాహణలో నిష్పక్షపాతంగా వ్యవహారించి,మండల ప్రజలకు మొదటి ప్రాధాన్యత, భద్రత, రక్షణ, భరోసా, కల్పిస్తామని వివరించారు.



**ఇక నుండి అన్నీకార్యక్రమాలు రేఖపల్లి స్టేషన్ నుంచే!..**

ఇక నుండి ప్రతీకార్యక్రమం రేఖపల్లి,పోలీస్ స్టేషన్ నుండే నిర్వహిస్తామని సూచించారు. శువిశాలమైన వాతావరణంలో సి.సి,కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వరరామచంద్రాపురం,మండల ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్, రేఖపల్లిలో నూతనంగా నిర్మించిన నూతన భవనంలోనే నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు.

**నేరాలు నియంత్రణలో!..**

నేరాలనియంత్రణలో కీలకంగా వ్యవహారిస్తామని,ఫ్రెండ్లీ పోలీస్ కు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు.స్టేషన్ ఆశ్రయించే బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలాచూస్తామని అన్నారు. మన స్టేషన్,ఫ్రెండ్లి పోలీస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ వేడుకల్లో విద్యార్థినీలు, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం బూత్ కన్వీనర్ కొట్టే రవీంద్రబాబుకు ఎమ్మెల్యే శిరీషా భాస్కర్ సత్కారం

**100 శాతం 'ఇంటింటికీ తెలుగుదేశం' పూర్తి చేసినందుకు అభినందనలు**

**ఎటపాక మండలంలోని 42 బూత్‌లలో మొదటి స్థానం**

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**'ఇంటింటికీ తెలుగుదేశం' డోర్ టు డోర్ సర్వే కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతంగా పూర్తి చేసిన లక్ష్మీపురం 284వ బూత్ కన్వీనర్ కొట్టే రవీంద్రబాబును రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా భాస్కర్ ఘనంగా సత్కరించారు. శుక్రవారం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రబాబును శాలువాతో సత్కరించి, ఆయన అందించిన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఎటపాక మండల పరిధిలోని మొత్తం 42 బూత్‌లలో 284వ బూత్ కన్వీనర్ రవీంద్రబాబు రికార్డు స్థాయిలో మొట్టమొదటిగా 100 శాతం సర్వేను పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచారని మండల నాయకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కణితి మధు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వల్లభనేని చందు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, వైస్ ఎంపీపీ దొంత మంగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముచ్చా శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్, నల్లజాల శ్రీకాంత్, నల్లజాల మధు, మాజీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, గ్రామ కమిటీ కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, స్వామి, శ్రీను, ఉండేటి వెంకన్న, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవీంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



లక్ష్మీపురం బూత్ కన్వీనర్ కొట్టే రవీంద్రబాబును సత్కరిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషా భాస్కర్

# అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను పోస్టులకు ఆహ్వానం

**-బద్వేలు మండల విద్యాశాఖ అధికారి ఎస్.మల్లిక**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బద్వేల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల స్థానంలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బద్వేలు మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్.మల్లిక తెలియజేశారు. బద్వేలు మండల పరిధిలోని గుండంరాజు పల్లె ఎంపీపీఎస్ -1, తిమ్మరాజు పల్లె ఎంపీపీఎస్-1, రఘునాథ పురం ఎంపీపీఎస్-1, ఎల్లుగారి పల్లె ఎంపీపీఎస్-1, అంబేద్కర్ నగర్ ఎంపీపీఎస్ -1, సి.బోయిన పల్లి ఎంపీపీఎస్-1, కుమ్మరి కొట్టాల ఎంపీపీఎస్-1, పుట్టాయపల్లె (హెచ్.డబ్ల్యు) ఎంపీపీఎస్-1, రాజుపాలెం జడ్పీహెచ్ఎస్-1, బాలాయపల్లె ఎంపీపీఎస్-1, ఎత్తిరాజుపల్లె ఎంపీపీఎస్ -1 పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలలను అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల ద్వారా భర్తీ చేయాలని ఆదేశాలు అందాయని పేర్కొన్నారు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలతో బద్వేలు మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో ఆగస్టు 16వ తేదీ నుండి 21 వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాల న్నారు. ఈ నియామకాలు పూర్తి తాత్కాలికమైనవని, ఎంపికైన వారు 01 సెప్టెంబర్ 2026 నుండి 30 ఏప్రిల్ 2027 వరకు మాత్రమే విధుల్లో కొనసాగుతారన్నారు. విధులలో చేరిన అకడమిక్ ఇన్స్ట్రక్టర్లకు స్కూల్ అసిస్టెంట్ స్థాయి వారికి 12500, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ స్థాయి వారికి 10,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించబడుతుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారుల పర్యవేక్షణలో మండల స్థాయిలో దరఖాస్తులు స్వీకరించి విద్యాశాఖ జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కోసం బద్వేలు మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ప్రజా జ్యోతి చెన్నూరు ఆగస్ట15** చెన్నూరు మండలం లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చీర్ల .సురేష్ యాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయకుమారి, స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ చాంద్ బాషా, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం నందు జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆర్ఆర్ స్కూల్ నందు కరస్పాండెంట్ టిఎన్ పరమేశ్వర్ రెడ్డి, రాజరాజేశ్వరి స్కూల్ నందు కరస్పాండెంట్ చావిడి నరసింహులు, ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఎగరవేసి వేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అధికారులు మాట్లాడుతూ ఎందరో త్యాగపలమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని వారన్నారు. దేశం కోసం బ్రిటిష్ వారితో పోరాడి మన స్వాతం జరిగిన పట్టి నాయకుని ఈరోజు గుర్తు తెచ్చుకొని మరి ఘనంగా నివాళులర్పించాలని అన్నారు. చెన్నూరు కి చెందిన స్వాతంత్ర సమరయోధుడు పెడబల్లి ఎల్లారెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి సన్మానించి, ఆయనకు పాదాభివందనం చేశారు సందర్భంగా స్వాతంత్ర సంఘ గ్రామంలో బాల ఎల్లారెడ్డి పాల్గొని దేశం కోసం కృషి చేశారని అన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, పార్టీ అధికారులు పాల్గొన్నారు

# టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి

--ఏలేశ్వరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

--సిహెచ్సీలో జెండా ఎగురవేసిన వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు

--జై భారత్.. వందే మాతరం నినాదాలతో మార్మోగిన ఏలేశ్వరం..

--జాతీయ జెండాలతో పార్టీ శ్రేణుల ర్యాలీ

--ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి



**కాకినాడ జిల్లా ఆగస్టు 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ఏలేశ్వరం పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏలేశ్వరం పట్టణ టీడీపీ కార్యాలయంలో బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను చేతబూని ర్యాలీగా వెళ్లి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.జై భారత్,వందే మాతరం నినాదాలతో పట్టణంలో దేశభక్తి ఉత్సాహం వెల్లివిరిసింది.ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం నిర్వహించారు.అనంతరం ఏలేశ్వరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో ఏలేశ్వరం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి మరింత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు యండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్నా,పెంద్ర శ్రీను,నాయకులు సామంతుల గోపి,మామిడి లలిత,బుగత శ్రీను,అనంతారపు రాజు,శంఖాని బాబ్జి,పాంద్రంకి రామమోహన్ రావు,పతివాడ అఖిలేష్,కోట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం స్వామి వివేకానంద స్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశభక్తి నినాదాలతో విద్యార్థుల ర్యాలీ.. ఆకట్టుకున్న నృత్యాలు, పిరమిడ్ ప్రదర్శనలు





**కూనవరం: ఆగస్టు 15, ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం భీమవరం గ్రామంలోని శ్రీ స్వామి వివేకానంద పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకునూరు కృష్ణార్జునరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, పిరమిడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకునూరు కృష్ణార్జునరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ సచివాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ సచివాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఆమె ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాచుపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి బద్వేల్ నియోజకవర్గమే నిదర్శనమన్నారు. బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో నియోజకవర్గం అన్ని రంగాలలో పారిశ్రామికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు సగినాల పకీరయ్య, రామకృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజారెడ్డి, ఉమా, కృష్ణ, మల్లయ్య, సుబ్బరాయు డు, ప్రసాద్, వెంకట్ రెడ్డి, రామిరెడ్డిలతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డు పొందిన జూనియర్ అసిస్టెంట్ మౌనిక.....

ప్రశంసించిన రెవెన్యూ సిబ్బంది



**చాగలమర్రి ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓబులం మౌనిక 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా, బెస్ట్ బిఎల్ఓ గా శనివారం రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఘనోర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎస్ ఐ ఆర్, ఓటర్ జాబితా సవరణలో ప్రజలకు అందుబాటులో ఉండి ఓర్పుతో సహనంతో సేవలందించారని, అలాగే బెస్ట్ బి ఎల్ వో గా ప్రసాద్ రెడ్డి కూడా అవార్డుకు ఎంపికైనందున చాగలమర్రి తహసిల్దార్ ఫణీంద్రుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు, సహాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు అభినందించారు. ఇలాంటి ప్రశంస పత్రాలు మరిన్ని అందుకోవాలని ప్రశంసించారు.

## బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ గ్రహీతలు!..

బెస్ట్ పెర్ఫార్మెన్స్ లో ఫస్టు వి.ఆర్.పురం!..



**వి.ఆర్.పురం,ఆగస్టు15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డు గ్రహీతలు మన వరరామచంద్రాపురం, మండల కేంద్రంలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, మంచి పెర్ఫార్మెన్స్ చేసి పోలవరంజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ముందుగా మండల, ఎం.పి.డి.వో, స్పెషల్ ఆఫీసర్, ఇమ్మానియల్, వడ్డిగూడెం, పంచాయతీ సెక్రెటరీ పాముల ప్రసాద్, జీడుగుప్ప సెక్రెటరీ టైగర్ వెంకట రమణ, జీడుగుప్ప వెల్ఫేర్ అసిస్టెంట్, జెఅర్జున్, వరరామ చంద్రాపురం,టెక్నీకల్ అసిస్టెంట్ టి సుబ్బారెడ్డి, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. గోదావరి, శబరి,వరదల్లో అద్భుతమైన "పెర్ఫార్మెన్స్" చేశారని ప్రశంశించారు. ఏజెన్సీప్రాంతంలో విధుల్లో నిస్వార్థంగా సేవలు అందించారని మండల ప్రజలు ప్రముఖులు అభినందించారు.

# గౌరీదేవిపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముువ్వన్నెల జెండాలతో మారుమోగిన దేశభక్తి నినాదాలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ**

**టెన్త్‌లో పాఠశాల ప్రథమురాలిగా నిలిచిన పిట్టల వినీలకు ఘన సన్మానం వినీలకు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేత**

**వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావును ఘనంగా సన్మానించిన విద్యార్థులు, గ్రామస్తులు**

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామ పంచాయతీ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ముువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ బాలుర వసతి గృహం, గ్రామ సచివాలయం, పశు వైద్యశాల, ముమ్మిడివరం ప్రాథమిక పాఠశాల తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### ప్రతిభకు ప్రోత్సాహం.. వినీలకు ఘన సన్మానం

గత విద్యాసంవత్సరంలో గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో 520 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానాన్ని సాధించిన గన్నవరం గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వరరావు--పోచమ్మ దంపతుల కుమార్తె పిట్టల వినీలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు (వైస్ ఎంపీపీ) దొంతు మంగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి అభినందించడంతో పాటు ఆమె విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో రూ.3,000 నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావును విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన సేవలను కొనియాడుతూ శాలువా కప్పి సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ అందించిన నగదు బహుమతిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఈ సందర్భంగా దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ప్రతిభావంతులైన విద్యార్థులను తమవంతుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వినీల భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, పాఠ శాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ ఉలవల శివ కనక రాజు, మడకం నరసింహారావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, కిరణ్ కుమార్, మల్లెల లక్ష్మణరావు, ముక్కెర భద్రరావు, చుంద్రు రాజా, ఎస్ఎంసీ చైర్మన్లు గుండె సుధాకర్, గడ్డం నాగరాజు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరీదేవిపేటలో పండుగ వాతావరణం నెలకొంది.



# విద్యార్థుల భవిష్యత్తుకు మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అండ

**విద్యార్థుల ప్రతిభకు పెద్దపీట.. రూ.1.20 లక్షలకు పైగా నగదు ప్రోత్సాహకాలు**

**హోళగుంద జూనియర్ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**విద్యార్థులను ప్రోత్సహించడంలో దాత మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ప్రత్యేక పాత్ర**



**హోళగుంద, ఆగస్టు 15, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించి, భారీగా నగదు బహుమతులు, మెమొంటోలు, పతకాలను అందజేశారు.

### విద్యార్థుల ప్రతిభకు పెద్దపీట.. రూ.1.20 లక్షలకు పైగా నగదు ప్రోత్సాహకాలు

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అందించిన ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మార్చి 2026 వార్షిక పరీక్షల్లో కళాశాల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన టాపర్లకు మొత్తం రూ.1,00,000 నగదు బహుమతులను ఆయన అందజేశారు.మొదటి టాపర్ సి ముస్కాన్ కు రూ.50,000, రెండో టాపర్ కు రూ.30,000, మూడో టాపం ˉకు రూ.20,000 చొప్పున నగదు పురస్కారాలు అందించారు. అంతేకాకుండా సెకండ్ ఇయర్ గ్రూప్ టాపర్లుగా నిలిచిన ప్రతి విద్యార్థికి రూ.10,000 చొప్పున అందించి ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా కల్పించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి ఆర్థిక ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా చేయాలనే మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ఆలోచనను పలువురు అభినందించారు. ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన సేవలు నిరూపిస్తున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

### దివంగత హెచ్.హేమావతి జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

రాజా పంపన్న గౌడ్ తనయుడు సిద్ధార్థ్ గౌడ్ తన మాతృమూర్తి దివంగత హెచ్. హేమావతి జ్ఞాపకార్థం ఫస్ట్ ఇయర్ టాపర్లకు మొత్తం రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. కళాశాల పూర్వ విద్యార్థి దేవరాజ్ తన వంతు సహాయంగా ఫస్ట్ ఇయర్ టాపర్లతో పాటు సెకండ్ ఇయర్ కాలేజ్ టాపర్‌కు కలిపి రూ.5,000 నగదు ప్రోత్సాహకం, ప్రత్యేక మెడల్స్, మెమొంటోలను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభకు మిక్కిలినేని వెంకట శివప్రసాద్ వంటి దాతలు అందిస్తున్న ప్రోత్సాహం గ్రామీణ విద్యాభివృద్ధికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## మడివాల మాచిదేవుని ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**ఆలయ నిర్మాణానికి విరాళం అందించి మిక్కిలినేని వెంకట శివప్రసాద్**



**హోళగుంద, ఆగస్టు 15, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ముందు నిర్మాణంలో ఉన్న రజక కుల ఆరాధ్యదైవం మడివాల మాచిదేవుని ఆలయానికి ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ రావు సేవాభావంతో అండగా నిలిచారు.దాదాపు పదేళ్లుగా నిర్మాణ పనులు నిలిచిపోయిన మడివాల మాచిదేవుని ఆలయానికి అవసరమైన సుమారు రూ.1 లక్ష విలువైన గ్రానైట్‌ను అందించేందుకు ఆయన రజక సంఘం పెద్దలకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ రావు మాట్లాడుతూ రజకులు ఐక్యంగా ఉండి తమ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రజకుల అభివృద్ధి కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు కుల, మత భేదాలకు అతీతంగా ఐకమత్యంతో జీవించాలని, మడివాల మాచిదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.మడివాల మాచిదేవుని ఆశీస్సులతో రజక కుటుంబాలన్నీ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన మిక్కిలినేని వెంకట శివప్రసాద్ కు రజక సంఘం నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుకుంద నాగరాజు, డ్రైవర్ షేకన్న, ఎంపీటీసీ శివన్న, కరెంటుమల్లి, మంగయ్య, కరెంటు మల్లికార్జున, కరెంటు లక్ష్మన్న, క్లబ్ ఈరన్న, నాగేంద్ర, రాజా, చిన్న ఈరన్న, మల్లికార్జున, నాగప్ప, ముద్దటమగి ఈరన్న, బీజేపీ ఉలిగన్న, ప్రెస్ యల్లప్ప, నాగరాజు, సున్నం వీరేష్, నాగప్ప, ఎలక్ట్రిషన్ మల్లి, శ్రీను, హనుమేష్, వీరేష్‌తో పాటు రజక యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మన వి.ఆర్.పురంలో!.. దినోత్సవ వేడుకలు!..

ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో!..



**వి.ఆర్.పురం, ఆగస్టు15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మండలంలోని గ్రామ,గ్రామాన, వాడవాడల, ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలోనూ, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్, కార్యాలయంవద్ద తహసీల్దార్ సరస్వతి,స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎస్.డి సాదిక్, ఎం.పీ.డీ.వో కార్యాలయంలో,ఎం.పీ.పి కారం లక్ష్మీ, అటవి శాఖ కార్యాలయంలో, డిఆర్వో ధర్మయ్య,వెలుగు కార్యాలయంలోమండల సమాఖ్య అధ్యక్షురారు రమాదేవి, ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ కార్యాలయంలో సెక్రెటరీ మారయ్య,రేఖపల్లి సచివాలయంలో ఎం.పీ.డీ.వో,స్పెషల్ ఆఫీసర్ ఇమ్మానియేల్, జాతీయ జెండాలను ఎగురవేసి స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయా కార్యాలయాలు, పాఠశాలలు వద్ద విద్యార్థులకు స్థానిక ప్రజలకు స్వీట్స్, పంచారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న మనదేశం బ్రిటిష్ వారి పాలననుండి విముక్తి పొందిందని,మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్, వంటి ఎంతోమంది మహానీయుల ప్రాణత్యాగాల ఫలితంగా మనకు ఈస్వేచ్ఛ లభించిందని, వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని,దేశభవిష్యత్తు నేటి యువతచేతిలోనే ఉందని, బాధ్యతగల పౌరులుగా దేశఅభివృద్ధికి పాటుపడాలని, ఐక్యతతో దేశాన్నిముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎం.పీ.టీ.సీ,పూనెం ప్రదీప్ కుమార్,ఎం.పీ.టీ.సీ బంధం విజయలక్ష్మి,మాజీ జడ్పీ.టీ.సీ ముత్యాల రామారావు, పాయం రామారావు,గొంది చంద్రయ్య, పులి సంతోష్ కుమార్,చిక్కాల బాలకృష్ణ, (బాలు) రెడ్డిమళ్ల శ్రీను,మోడెమ్ నరేష్ కుమార్, చీమల కాంతారావు,తదితర ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

**శ్రీ ఆదిత్య స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ఆదిత్య విద్యార్థుల అద్భుత విజయాలు..గిన్నిస్ రికార్డ్స్‌లో ముగ్గురికి చోటు**

**మండలస్థాయి ప్రతిభ అవార్డుల్లో ఆరుగురు షైనింగ్ స్టార్స్**

**విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించిన పాఠశాల యాజమాన్యం**

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** కృషి, పట్టుదల ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే చిన్నారులు ఏ రంగంలోనైనా రాణిస్తారని శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వెంకట్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాఠశాల ప్రాంగణంలో సందడి చేయగా, ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు యాజమాన్యం బహుమతులు అందజేసింది.

**గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఆదిత్య విద్యార్థులు**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ భారీ కరాటే ప్రదర్శనలో 1,212 మంది పాల్గొన్నారు. ఇందులో ఆదిత్య స్కూల్ విద్యార్థులు సాయి అనన్య, దీప్తి, తొమ్మిదేళ్ల బాలుడు రోహిత్ వర్మ తమ ప్రతిభతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను ఇటీవల మండల పర్యటనకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై సదరు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

**ప్రతిభ అవార్డుల్లో ఆదిత్య హవా**

2024-25 విద్యా సంవత్సరంలో ఎటపాక మండలానికి నాలుగు ప్రతిభ అవార్డులు కేటాయించగా, అందులో మూడు అవార్డులను ఆదిత్య పాఠశాల విద్యార్థులు నలజాల భావన, గడేసుల హేమ వర్షిణి, ఎం.అభిలాష్ కైవసం చేసుకున్నారు. అలాగే 2025-26 సంవత్సరానికి గాను ప్రతిభ కనబరిచిన ఎం. జస్వంత్, జి. సాహిత్య, పి. రిషిలతో కలిపి మొత్తం ఆరుగురు 'షైనింగ్ స్టార్స్' తల్లిదండ్రులను కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మి ఘనంగా సత్కరించారు.

**చదువుతో పాటు స్వీయరక్షణ అవసరం**

పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు, స్వీయరక్షణ ఎంతో అవసరమన్నారు. ఇందుకోసం గత తొమ్మిదేళ్లుగా 7త్ డాన్ బ్లాక్ బెల్ట్ మాస్టర్ యు.ముత్తు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక కరాటే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, గత పదో తరగతి ఫలితాల్లో చింతూరు డివిజన్‌లోనే తమ పాఠశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రీనివాస్, సంధ్య, ప్రసన్న, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, జయంతి, వాసవి, వెంకటలక్ష్మి, శివదేవి, నాగమణి, అస్మా, శిరీష, ఎం.శిరీష, శ్రీనివాసరావుతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ ఆదిత్య స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు సాలూరులో యువశక్తి ట్రస్ట్ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు

**-ఈ సందర్భంగా విద్యార్థులకు మెడికల్ కిట్లు,మొక్కల పంపిణీ**

**సాలూరు, న్యూస్** సమాజ సేవలో నిరంతరం ముందుంటూ ఆరోగ్యం,విద్య,పర్యావరణ పరిరక్షణ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాలూరు పట్టణంలోని చిన్న బజారు సమీపంలోని శ్రీ వెంకట విద్యాగిరి స్కూల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యువశక్తి ట్రస్ట్ వారు విద్యార్థులకు మెడికల్ కిట్లు,మొక్కలు పంపిణీ చేయడంతో పాటు చాక్లెట్లు,బిస్కెట్లు అందజేశారు. యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య,పర్యావరణం, సామాజిక చైతన్యం వంటి అంశాలపై నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని పలువురు కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో అనుసంధానించడం ట్రస్ట్ సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని సేవా కార్యక్రమాల ద్వారా భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.దేశభక్తితో సాలూరు వీధుల్లో కాలేజ్ విద్యార్థులతో శ్రీ వెంకట విద్యా గిరి పాఠశాల నుండి మెయిన్ రోడ్ కన్యాక పరమేశ్వరీ ఆలయం వరకు ర్యాలీ,చేస్తూ జైహింద్, భరత్ మాతకీ జై అనే నినాదలతో సాలూరు పట్టణాన్ని హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి,పాఠశాల సిబ్బంది ఈశ్వరమ్మ,రమ,




# కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న - కార్మికుల సంక్షేమం , హక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి - కార్మికులకు చట్టపరమైన అవగాహన ఎంతో అవసరం
- కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ స్వామి యాదవ్ - హక్కుల కోసం ప్రతీ ఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలి
- హైకోర్టు అడ్వకేట్ సుమిత్ - కార్మికుల సంక్షేమమే లక్ష్యం - కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గరికి లక్ష్మణ్





**హైదరాబాద్ , ప్రజాజ్యోతి న్యూస్:** హైదరాబాద్ మెహిదీపట్నం లో గల కనకదుర్గా కాలనీ లేబర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ స్వామి యాదవ్ , తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ స్పెషల్ సెల్ కమిటీ రాష్ట్ర సభ్యులు పి.రామారావు, హైకోర్ట్ అడ్వకేట్ సుమిత్, సురేష్ , జగన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ స్వామి యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని , వారి త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం అని తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని , సమాజంలో ఐక్యత , సోదరభావం పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేస్తూ సమాజ అభివృద్ధికి కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, లేబర్ కార్డులు, ఆరోగ్య, విద్య, సామాజిక భద్రత వంటి ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ స్పెషల్ సెల్ కమిటీ రాష్ట్ర సభ్యులు పి.రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుండి విముక్తి పొందడం మాత్రమే కాదని , ప్రతీ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులు , సమానత్వం , స్వేచ్ఛను కాపాడుకోవడం అని తెలిపారు. కార్మికులు తమ హక్కులు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,చట్టపరమైన రక్షణ లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్ సుమిత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తిని ,త్యాగాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. .కార్మికులకు ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. అనంతరం గరికి లక్ష్మణ్ మాట్లాడుతూ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ద్వారా కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వ పథకాలు , లేబర్ కార్డులు , హక్కులు , చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గా లేబర్ అసోసియేషన్ చైర్మెన్ గరికి సూరిబాబు , సలహాదారులు పత్తిపురపు కమలేశ్వర రావు , తోర్లకొండ వెంకటేష్ , ఉపాధ్యక్షులు కంటిభుక్త ధర్మారావు , చీకటి కృష్ణ , ఉప ప్రధాన కార్యదర్శులు లచ్చుభుక్త పాపారావు , లచ్చుభుక్త నాగభూషణ్ , సంయుక్త కార్యదర్శి పైసెక్కి లక్ష్మీ నారాయణ , ఉప సంయుక్త కార్యదర్శి లచ్చుభుక్త రాజారావు , అనకాపల్లి.గోవింగ , దారపు గణపతి , గర్లంకి ప్రసాద్ , కోశాధికారి పాపారావు , బెవర త్రినాథ , తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్త తలారి వీరమ్మకు ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం

**కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, తోటి ఉద్యోగులు**

**ఎటపాక ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** సమాజ సేవలో అంకితభావంతో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తోంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రంపచోడవరం కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త తలారి వీరమ్మ జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ చేతుల మీదుగా 'ఉత్తమ ఉద్యోగి' ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరుస్తూ, గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంలో ఆమె చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డును అందించింది. తలారి వీరమ్మ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల ఎటపాక మండల తోటి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సిబ్బంది, లక్ష్మీపురం పంచాయతీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు ఘనంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గుర్తింపు తోటి కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని పలువురు పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'ఉత్తమ ఉద్యోగి' అవార్డు అందుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్త తలారి వీరమ్మ

# జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

**--ఏలేశ్వరంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**-- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో మండల అభివృద్ధి..**

**-- ఎంపీడీవో రామరాజు అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యక్రమం**

**కాకినాడ జిల్లా ఆగస్టు 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో రామరాజు వర్మ అధ్యక్షతన,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను గౌరవించాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని,ప్రజా సంక్షేమం,గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పేదలు,విద్యార్థులు,వైద్య అవసరాలు ఉన్న వారికి అండగా నిలుస్తామని తెలిపారు.జె అన్నవరం పీహెచ్‌సీల పరిధిలో వైద్య రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురిని ఎంపీపీ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవరాజు, ఎంపీటీసీలు యిజనగిరి శివప్రసాద్, పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, కాలారి గిరీష్, అలమండ నాగు, బొడ్డు మంగ, పసల నాగేశ్వరరావు, జె.అన్నవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ జయరాం, డాక్టర్ నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్ఎస్ఎస్ రాజు, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కిరణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు ప్రతిఫలం.. సీఐ వెంకటేశ్వరరావుకు ప్రశంసా పత్రం

**ఉత్తమ సేవలకు ప్రభుత్వ గుర్తింపు.. అధికారుల చేతుల మీదుగా సత్కారం**

**బేతంచెర్ల:ఆగస్టు 15(ప్రజా జ్యోతి)** విధి నిర్వహణలో అంకితభావం.. ప్రజల భద్రతే లక్ష్యంగా సేవలు.. శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతమైన పనితీరు.. బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావుకు ప్రభుత్వ స్థాయిలో గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ సునీల్ షోరన్, ఐపీఎస్ చేతుల మీదుగా సీఐ వెంకటేశ్వరరావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, సేవా దృక్పథాన్ని గుర్తిస్తూ ఈ గౌరవం దక్కడం విశేషంగా నిలిచింది.



**ప్రజలే నా బలం.. మీడియా సహకారం మరువలేనిది**

ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా సీఐ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తన విధుల నిర్వహణలో సహకరిస్తున్న బేతంచెర్ల మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం, పోలీసు శాఖ సిబ్బంది సమన్వయం, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారంతోనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతున్నానని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంలో మీడియా అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ భవిష్యత్తులోనూ మరింత బాధ్యతతో విధులు నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

**అభినందనల వెల్లువ**

ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ డి. వెంకటేశ్వరరావుకు పోలీసు అధికారులు, సిబ్బంది, బేతంచెర్ల మండల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ పురస్కారం ఆయన సేవలకు దక్కిన గౌరవమే కాకుండా, ప్రజల పట్ల పోలీసు శాఖకు ఉన్న బాధ్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆమదాలవలస మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పేడాడ రామ్మోహన్

**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏ.ఎం.సి) నూతన చైర్మన్‌గా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ రామ్మోహన్ ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన చైర్మన్ పాలకవర్గ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు మరియు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మార్కెట్ కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. నూతన చైర్మన్ పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆమదాలవలస మార్కెట్ కమిటీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏ .ఎం.సి చైర్మన్ పేడాడ రామ్మోహన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏ .ఎం.సి డైరెక్టర్లను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు.అనంతరం చైర్మన్ పేడాడ రామ్మోహన్ మాట్లాడు తూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కూటమి పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తానని, పాలకవర్గ డైరెక్టర్లు , అధికారుల సమన్వయంతో మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, స్థానిక రైతులు , అభి మానులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 80 స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు సిపిఐ ఆధ్వర్యంలో బీటీ పక్కిరప్ప కార్యాలయంలో నిర్వహించిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సభ్యులు బి. గోవిందు హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ 1947లో నాటిన స్వాతంత్ర్యం అనే వృక్షానికి 80 సంవత్సరాలు వచ్చాయి. అసమాన త్యాగాల ఎరువుతో, భవిష్యత్ ఆశల నీటితో, రాజ్యాంగ సాగుభూమిలో, స్వావలంబన చట్టాల రక్షణ కంచెల్లో నాటుకున్న మొక్క ఇది. మతతత్వం, కులవివ క్ష, సాంఘిక అణచివేత లాంటి చీడపురుగులు, సామ్రాజ్యవాద మిడతల దండు ఈ మొక్కను నులిపేయకుండా 'భారతీ యులమైన మేము' అంటూ ప్రతిజ్ఞ చేశారు. అలాంటి స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాయా? అంటే 'లేదు' అనే సమాధానానికి కాపలాదారులే జవాబు చెప్పాలి. ఉమ్మడి కృషి వల్ల సాగిన స్వాతంత్ర్య క్షీరసాగర మధన అమృతం కొందరికీ, హాలాహలం అత్యధికులకు అనే కాలం ఎల్లకాలం సాగదని కొత్త గొంతుకలు నినదిస్తున్నా యి. కార్మిక, కర్షకుల మధ్య పెరుగుతున్న ఐక్యత, నవతరం స్పందిస్తున్న తీరు కొత్త ఆకులను చిగురింపచే స్తున్నాయినీ అన్నారు. భారతదేశంలో ఉన్న కేవలం 300 కుటుంబాల బడా కార్పొరేట్ పెట్టుబడి దారుల చేతుల్లో రూ.138 లక్షల కోట్లు వున్నాయని ఇండియా తాజా నివేదిక ప్రకటించిందని అన్నారు. జాతీయ పథకాన్ని నేలకు దించిన వీరవనితలు లాఠీలకు తుపాకులకు ఎదురైన కార్మిక కర్షకులు నాటిన స్వాతంత్ర ఫలాలు మాకు ఎందుకు దక్కలేదని న్యాయమైన వాటా కోసం నూతన మార్గంలో మరో స్వాతంత్రం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శులు దాసరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కుల్లాయప్ప, పట్టణ అధ్యక్ష కార్యదర్శి పుల్లయ్య,ప్రసాద్, హమాలి యూనియన్ నాయకులు చిదంబరి, ఓబులేసు రామాంజనే యులు వెంకటరాముడు, కత్తి శీన. ఆటో యూనియన్ నాయకులు అంజి ట్రాన్స్ పోర్ట్ తమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సహకారంలో ప్రగతి-రైతులకు కొత్త భరోసా!..

వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి పీ.ఏ.సీ.ఎస్,కు!..ఎఫ్.పీ.వో,గా గుర్తింపు!..
రైతులకు మరింత మెరుగుపడనున్న రుణసౌకర్యం!..
నాబార్డు నిధులతో వ్యవసాయ ఉత్పాదకాలుఅందుబాటులోకి!..
రైతులపెట్టుబడి భారంతగ్గే అవకాశం!..
ఎఫ్.పీ.వో,లో ఇప్పటికే 550 మందివరకు రైతుల సభ్యత్వం!..
కనీసం 300 మంది సభ్యులు ఉండాలనే, నిబంధనను అధిగమించినసంఘం!..
విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటు ధరలకు అందించే అవకాశం!..
జనరిక్, పురుగు మందుల దుకాణాల ఏర్పాటుకు చర్యలు!..
ఎఫ్.పీ.వో, గుర్తింపుపై మండల రైతుల్లో హర్షం!..
రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి!..
సొసైటీఅధ్యక్షులు గొంది చంద్రయ్య!..సీ.ఈ.ఓ కోట్ల శ్రీనివాస్!..





**వి.ఆర్.పురం,ఆగస్టు15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**రైతుల సంక్షేమమేధ్యేయంగావ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వి.ఆర్.పురం,మండలంలోని రేఖపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి (పీ.ఏ.సీ.ఎస్) ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పీ.వో)గా గుర్తింపులభించింది. దీంతోమండల రైతులకు రుణసౌకర్యంతో పాటు వ్యవసాయ పెట్టు బడుల భారంతగ్గి, మరిన్ని ప్రయోజనాలు అందే అవకాశం ఏర్పడింది. ఈ గుర్తింపు పట్ల, మండల రైతులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వంనాబార్డు నిధులతో, అప్కాబ్,ఎన్.సీ.డీ.సీ, పర్యవేక్షణలో పీ.ఏ.సీ.ఎస్,లను ఎఫ్.పీ.వో,లుగా అభివృద్ధి చేస్తోంది.ఇందులో భాగంగా ఎంపికైన సహకార సంఘాల్లోవి.ఆర్.పురం, మండలంలోని రేఖపల్లి సహకార సంఘానికి ఈఅవకాశం దక్కింది. ఎఫ్.పీ.వో,ద్వారా రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు అవసరమైన వ్యవసాయఉత్పాదకాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టనున్నారు.

**రైతులకు మరిన్ని ప్రయోజనాలు!..**

పీ.ఏ.సీ.ఎస్,ఎఫ్.పీ.వో,గా మారడంతో, నా బార్డు నుంచి అదనపు నిధులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. వీటితో రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను కొనుగోలు చేసి అందుబాటు ధరలకు అందించనున్నారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా రైతులకు రుణసౌకర్యంమరింత మెరుగుపడనుంది.దశలవారీగా జనరిక్,పురుగుమందుల, దుకాణాలనుఏర్పాటు చేసే అవకాశంఉండటంతో రైతులకు అవసరమైన సామగ్రిస్థానికంగానే లభించనుంది.దీంతో రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం కొంతవరకుతగ్గేఅవకాశం ఉంది.

**550 మంది వరకు సభ్యత్వం!..**

ఎఫ్.పీ.వో,లో నిబంధనల ప్రకారంకనీసం300మందిరైతు సభ్యులు ఉండాలి.ఇప్పటికే రేఖపల్లి సహకార సంఘంలో సుమారు 550 మందివరకు సభ్యులునమోదైనట్లు తెలుస్తోంది.ఎఫ్.పీ.వో,వల్ల కలిగే ప్రయోజనాలపైసహకార సంఘం సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**పెట్టుబడి భారం తగ్గుతుంది!..**

ఎఫ్.పీ.వో,ద్వారా రైతులకు రుణసౌకర్యం మెరుగుపడటంతో పాటువ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటు ధరలకుపొందే అవకాశం ఉంటుందని సహకార సంఘం ప్రతినిధులు తెలిపారు.దీంతో రైతుల పెట్టుబడి భారం తగ్గి,వ్యవసాయంలో లాభదాయకత పెరిగే అవకాశం ఉందన్నారు.

**అధ్యక్షులు,సీ.ఈ.ఓ,ప్రకటన!..**

వి.ఆర్.పురం,మండలంలోని రేఖపల్లి సహకార సంఘానికి ఎఫ్.పీ.వో,గాగుర్తింపు లభించడం మండల రైతులకు ఎంతో ప్రయోజనకరమని సహకార సంఘం అధ్యక్షులు గొంది చంద్రయ్య,సీ.ఈ.ఓ, కోట్ల శ్రీనివాస్,ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఎఫ్.పీ.వో,ద్వారా రైతులకు రుణ సౌకర్యం మెరుగుపడటంతో పాటువ్యవసాయ పెట్టుబడుల భారం తగ్గే అవకాశం ఉందన్నారు.నాబార్డు తదితర సంస్థల నుంచి అందే నిధులను వినియోగించుకుని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు, రైతులకు అవసరమైన సేవలను సహకార సంఘం ద్వారా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎఫ్పీవో ద్వారా లభించే అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మండల రైతుల ఆర్థికాభివృద్ధికి ఈ ఎఫ్.పీ.వో మరింత దోహదపడుతుందని వారు ఆశాభావంవ్యక్తం చేశారు.

# ఎల్ఎల్సి కెనాల్ కు సాగు,తాగు నీరు ఇచ్చి రైతులను కాపాడాలి...
# వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి

:-ఎల్ఎల్సి కెనాల్ పట్ల కూటమి నాయకుల వైఖరి ఏమిటిది...
వైసీపీ మండల నాయకులు ఏకంబరం రెడ్డి
: రైతులకు సకాలంలో యూరియా అందించాలి... కో-ఆప్షన్ మెంబర్ మబుసాబ్




**కౌతాళం,ఆగస్టు 15 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం రోజున మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాలు మేరకు వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వైసిపి నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నో ప్రభావం వల్ల వర్షాలు చాలా తక్కువగా రైతులకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. ముఖ్యంగా డ్యాం పై భాగంలో అధిక వర్షాలు రావడం వల్ల డ్యామ్ పూర్తిగా నిండినది.ప్రస్తుతం డ్యామ్ లో నీళ్లు నిలవ ఉన్నాయి. 25 క్యూసెక్కులు నీళ్లు వచ్చి డ్యామ్ లో చేరుతున్నాయి.కానీ కూటమి నాయకులకు, జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు రైతులను గురించి ఆలోచించడమే లేదని అన్నారు. పక్కన ఉన్న కర్ణాటక వారి ఇండెంట్ తీసుకు వెళుతున్నారు కానీ, మనకు రావాల్సిన వాటా కూటమి ప్రభుత్వం ఎందుకు తీసుకో రావడంలేదని ప్రశ్నించారు.ఆ నీళ్లను కర్ణాటక రైతులు కాలువ మీద వచ్చి మా నీళ్లు ఆంధ్ర రైతులు వాడుకోవడానికి హక్కు లేదంటూ కాలువకు ఇసుక సంచులు వేసి నీళ్లను కిందకు పోకుండా నిలిపి వేస్తున్నారని అన్నారు.కూటమి నాయకులు ఇంటింటి తిరుగుతూ మేము అభివృద్ధి చేసినాము,ప్రజల పట్ల, రైతుల పట్ల మేము సేవ చేయడానికి ఉన్నామని చెప్పుంటే విచిత్రంగా ఉందని అన్నారు.పలికిన నాయకులు ఎక్కడున్నారని వారు అన్నారు.కావున వెంటనే స్పందించి కూటమి నాయకులు, జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ అధికారులు బోర్డు పరిధిలో ఉన్న అధికారులతో మాట్లాడి మన ఇండెంట్ ఇచ్చి వెంటనే మనకు రావలసిన వాటా డ్యాము నుంచి నీళ్లు వెంటనే వదిలి రైతులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వైసిపి నాయకులు హెచ్చరించారు. అదేవిధంగా రైతులకు ఎరువులు సకాలంలో అదే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి,కో -ఆప్షన్ మెంబర్ మాబు సాబ్, ఏకంబరం రెడ్డి, రామన్న గౌడ్,బసవ ప్రభు,మాజీ సర్పంచులు అవతారం,పాల్ దినకర్,వద్దే రామన్న,సక్రి తిక్కయ్య,సమద్, ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి,పెద్ద లింగన్న,మౌల, ఉరుకుంద దానియల్, సోషల్ మీడియా ఖాదర్ లింగ,రామకృష్ణ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** నారాయణ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను స్మరిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, కమిటీ సభ్యులు, సేవాభిమానులు మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పేద మరియు నిరుపేద ప్రజల కోసం ఉచిత వైద్య ఆరోగ్య సేవలు నిర్వహిం చారు. ప్రత్యేకంగా డయాబె టిస్ బాధితుల కోసం ఎఫ్ బి ఎస్ (తినకముందు రక్తంలో చక్కెర పరీక్ష), పిఫిబిఎస్ (తిన్న తర్వాత రక్తంలో చక్కెర పరీక్ష) ఉచితంగా నిర్వహిం చారు. ఈ వైద్య సేవలకు థైరోకేర్ ముంబై సహకారం అందించింది. నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించ దం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కల్పించడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండే సమాజ నిర్మాణమే మా సంకల్పం" అని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ తరఫున అధ్యక్షులు నారాయణ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు ట్రస్ట్ వైద్య బృందం నారాయణ స్వామి రిటైర్డ్ ఎంఈఓ నారాయణరెడ్డి, ఎన్ శంకర్ నాయక్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

--జగ్గంపేటవైసీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ




**కాకినాడ జిల్లా ఆగష్టు 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జోన్--2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తోట శ్రీ రాంజీ జాతీయ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తోట శ్రీ రాంజీ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొ న్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు,దేశ సమైక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తులా రాము,జగ్గంపేట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా,యువ నాయకులు అంబటి చిన్నా, శెట్టి సోమరాజు,కాకినాడ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి,రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఉపాధ్యక్షుడు కుండా జాన్ వెస్లీ,కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి వరుపుల సూరిబాబు,జిల్లా బూత్ కమిటీ సభ్యుడు రావుల సురేష్ కుమార్,జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపువరపు ప్రసాద్,అడబాల నాగు,జగ్గంపేట మండల జనరల్ సెక్రటరీ పినిశెట్టి లోవరాజు,ఉయ్యూరు నాని,మడగల గంగాధర్‌తో పాటు నియోజకవర్గ, మండల,గ్రామస్థాయి వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు సీఐ బి సూర్య అప్పారావుకు సేవా పతకం..

--విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు పురస్కారం
--కలెక్టర్ ఎన్ హరేంధిర ప్రసాద్,ఎస్పీ జి బిందుమాధవ్ చేతుల మీదుగా ప్రదానం




**కాకినాడ జిల్లా ఆగస్టు 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్తిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి సూర్య అప్పారావుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ సేవా పతకాన్ని ప్రకటించింది.విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, అంకితభావం,సమర్థవంతమైన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక పతకాన్ని ప్రదానం చేసింది.2026 ఆగస్టు 15న కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎన్ హరేంధిర ప్రసాద్,జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ చేతుల మీదుగా సీఐ బి సూర్య అప్పారావు సేవా పతకాన్ని అందుకున్నారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు సేవా పతకం లభించడం పట్ల సీఐ సూర్య అప్పారావుకు ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం,పోలీస్ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైసిపి యువ నాయకుడు సులేకేరి ఆదినారాయణ రెడ్డి



**కౌతాళం ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని సులేకేరి గ్రామంలో పదవ తరగతి ఎవరైతే అత్యధిక మార్కులు వస్తారో ఆ విద్యార్థికి 10,000 రూపాయలు బహుమతిగా అందజేస్తామని ఆ రోజు చెప్పడంతో ఆగస్టు 15వ తేదీన ఆ విద్యార్థికి 10,000 రూపాయలు అందజేశామని వైసిపి యువ నాయకుడు ఆదిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోజు మాట ఇచ్చాం కాబట్టి నేడు ఆ మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మా వంతుగా విద్యార్థులకు సహాయ, సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. ఈరన్న,వీరేష్,బీమా, లింగన్న,వెంకటేష్, హనుమంత తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బహుమతులు అందజేతలి

**కంబదూరు ఆగస్టు:15(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** భారతదేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025-26 పది ఫలితాలలో పలువురు. ద్యార్థిని,విద్యార్థిలు మంచి మార్కులు సాధించినందుకు గాను తెలుగులో వందకు 99 మార్కులు సాధించిన సుజాత దినకర దంపతుల రెండవ కుమార్తె టీ వర్షితకు , జడ్పిటిసి గుద్దేళ్ళ నాగరాజు, పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్,తెలుగు టీచర్ నాగరాణి,ల చేతుల మీదుగా ఆ విద్యార్థినికి తెలుగు వారి పెద్ద బాలశిక్ష ప్రథమ, ద్వితీయ భాగము,ల పుస్తకాలను అందజేశారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: టిడిపి మండల కన్వీనర్ కాసింవలి



**నందవరం, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ ఖాసింవలి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మాచాపురం గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, మౌలిక వసతులపై గ్రామస్తులతో చర్చించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులు ఎన్నో మన గ్రామానికి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి చేశారన్నారు. అంతే కాకుండా సూపర్ సిక్స్ పథకాలలో సూపర్ సక్సెస్ అయినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎస్ బడేసాబ్ మరియు అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యవసాయ అధికారిగా విజయ్ కుమార్ రెడ్డికి ప్రశంసా పత్రం

**బేతంచెర్ల:ఆగష్టు15(ప్రజా జ్యోతి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యవసాయ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డికి ఉత్తమ వ్యవసాయ అధికారిగా ప్రశంసా పత్రం లభించింది. నంద్యాల జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా విజయ్ కుమార్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రైతులకు వ్యవసాయ శాఖ పథకాలను చేరువ చేయడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవ గాహన కల్పించడం, రైతు లకు అవసరమైన సేవలు అందిం చడంలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డిని పలువురు అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత సేవలందించాలని వారు ఆకాంక్షించారు.



# ఐటీడీఏ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పతావిష్కరణ చేసిన పి ఓ శుభమ్ నౌక్వాల్**

**చింతూరు ఆగస్ట్ 15ప్రజాజ్యోతి** ఐ టిడిఏ కార్యాలయంలో జాతీయ జెండా రెపరెపలాడింది. శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలో అన్ని కార్యాలయాల్లో జాతీయ పథకాలను ఘనంగా అధికారులు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో శుభం నౌక్వాల్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా పోలీస్ విభాగం ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించిన ఆయన అనంతరం మాట్లాడుతూ ప్రతి భారతీయుడు గౌరవించాలని అలాగే ఒక ఆగస్టు 15 రోజే కాకుండా మనకు స్వాతంత్రం రావడం వల్ల ఆ ఫలాలతో మనం అభివృద్ధి చెందాలని, దానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా యువత డ్రగ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, ఐటీడీఏ ఏపీవో రామ తులసి, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ తదితర శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# తహసిల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతూరు ఆగస్ట్ 15పరజాజ్యోతి** తహసిల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుద చింతూరు. చింతూరు లోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తహసిల్దార్ అర్జున్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలో వేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులగురుంచి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమం కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటం మా త్రమే కాదని, ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికత రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం జరిగిన మహోద్యమమని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో గిరిజనులు పోషించిన కీలక పాత్రను గుర్తుచేశారు. అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగాలు దేశ స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తి అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం, న్యాయం అందే భారతదేశ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. "వందేమాతరం", "జనగణమన" గీతాలను ఆలపించి జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు. స్కూలు బాల బాలికలకు చాక్లెట్లు మంచి పెట్టారు. కార్యక్రమంలో చింతూరు డిప్యూటీ తహశీల్దార్ సయ్యద్ హుస్సేన్, కారం సుబ్బారావు, ఆర్ఐ విగ్నేష్, సోడి రామచంద్రం, లక్ష్మణ్,సునిత సిబ్బంది పాల్గొన్నారు.





# తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 15.** మండల కేంద్రమైన పోడూరులో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ప్రజలు దేశభక్తి కలిగివుండి సమైఖ్యంగా ఉండాలన్నారు ఎవరికి వారు వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ దేశ అభివృద్ధిలో తమ వంతు పాలుపంచుకోవాలన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సభ్యత్వం సబ్బితి సుమంగళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఎంపీడీవో బి మంగ కుమారి తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్లు జాతీయ నేత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు విద్యార్థులు జాతీయ గీతాలను ఆలాపించారు భారత మాత, పోరాట వీరుల వేషధారణ చిన్నారులు ఆకట్టుకున్నారు. పోలీసులు మండల అధికారులు వి అర్ వో లు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల ను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జిల్లా తెలుగు సెక్రటరీ బి.ఎల్.ఎల్.బి లోలుగు వెంకట్**
**- లోలుగు జేపీహెచ్ఎస్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**-విద్యార్థులను ప్రోత్సహించిన లోలుగు వెంకట్**
**- నగదు బహుమతులు, క్రీడా సామగ్రి అందజేత**

**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం, లోలుగు జేపీహెచ్ఎస్ పాఠశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగు సెక్రటరీ బి.ఎల్.ఎల్.బి లోలుగు వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు కూటమి నాయకులు లోలుగు కామరాజు, లోలుగు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో 500 కు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 నగదు ప్రోత్సాహక బహుమతి తో పాటు షీల్డ్, మెమొంటోలు అందించి సత్కరించారు. అలాగే పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతుగా వాలీబాల్ కిట్,2 వాలీబాల్ నెట్‌లు, క్రికెట్ కిట్‌ను అందించినట్లు వెంకట్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, క్రికెట్ పోటీలలో విజేతలకూ నగదు బహుమతులు, ప్రథమ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు అందించిన స్వాతంత్ర్య ఫలాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ప్రతీ ఒక్కరూ గాంధీజీ కలలు గన్నా స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఇటువంటి ప్రోత్సాహం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని లోలుగు వెంకట్ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆయన అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.





## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా 80 వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిల్లి ఉషారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిల్లి మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎస్. వాసుదేవరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,జిల్లా పార్టీ కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , కిల్లి నాగేశ్వర రావు , ఈ. ఓ పొన్నాడ జగదీష్ ,కూటమి నాయకులు , కార్యకర్తలు,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.





# భారతమాతకు సెల్యూట్, స్వాతంత్ర్య సమరయోధులకు వందనం

:-ఏరిగేరిలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి మరియు యువనాయకులు.

:-విద్యార్థులతో కలిసి నృత్యం చేసిన టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి

:-విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులు, ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన టీడీపీ ఇంచార్జి రాఘవేందర్ రెడ్డి










**కౌతాళం,ఆగష్టు 15 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం ఏరిగేరి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి యువనాయకులు ఎన్.రాజారెడ్డి పాల్గొని జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేసి,విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలతో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో భాగస్వాము లయ్యారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యారంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనేది మంత్రి నారాలోకేష్ లక్ష్యం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించి, భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.అలాగే మన పల్లె మారాలి మన రైతు బాగుపడాలి మన గ్రామాలు అభివృద్ధి చెందాలి...మనమంతా అభివృద్ధి చెందాలి అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ పాఠశాలకు ఏ అవసరం వచ్చినా నేను మీకు అండగా ఉంటాను.మీరు చూపించిన ఉత్సాహం, దేశభక్తితో ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించడం అభినందనీయం అని విద్యా ర్థులను,ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఉత్సా హంగా నృత్యం చేస్తూ వేడుకల్లో మరింత సందడి నింపారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందజేసి సత్కరించారు.పాఠశాలలో విద్యార్థుల విజయానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఘనంగా సన్మానించి,వారి సేవలను అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.జై హింద్ జై భారత్ ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు సతీష్ నాయుడు,మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు,మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, టౌన్ ప్రెసిడెంట్ రాజానందన్, బీజేపీ వెంకట రెడ్డి, జనసేన రామాంజి,నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు రామకృష్ణ,గ్రామ సీనియర్ నాయకులు రామాంజులు, గబుగా అంజనేయ్య, ముకయ్య,గ్రామ అధ్యక్షులు బసవరాజు,గ్రామ నాయకులు గిడ్డయ్య,స్కూల్ చైర్మన్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు,పిఈటి ఉపాధ్యాయులు రాము, మరియు ఉపాధ్యాయులు బృందం,యూనిట్ ఇన్చార్జి చెవుల రమేష్,వడ్డె రంగస్వామి,బూత్ ఇన్చార్జి ఉప్పర వీరేష్,ఎస్సీ సెల్ వీరేష్,చిదురా భీమేష్,ఆంజనేయ్య, ఉరుకుంద మహాదేవ నాయుడు,తోవి గిత్తర్ శంకర్,విజయ్,అంజి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి విద్యార్థునులు పాల్గొన్నారు.

# వేల ప్రాణాల ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం





**ఏపీ డబల్యూ జే ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్..**

**ఎమ్మిగనూరు, ఆగస్ట్ 15(ప్రజా జ్యోతి):** పట్టణంలో వై వైఎస్సార్ సర్కిల్ లో ఆగస్టు 15 సందర్భంగా ఏ పి డబల్యూ జే ఎఫ్ జర్నలిస్టు యూనియన్ మరియు ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం వారి ఆధ్వర్యంలో ఇండియన్ ఫ్లాగ్ స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏపీడబ్ల్యూజెఎఫ్ తాలూకా అధ్యక్షులు షబ్బీర్, ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ పట్టణంలోని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో యువకులకు స్వచ్ఛందంగా పాల్గొని పెద్దలకు,పిల్లలకు చాకోలెట్లు పంచుతూ వాహనాలకు ఇండి యన్ ఫ్లాగ్ స్టిక్కరింగ్ చేశారు. అలాగే అప్పటి బ్రిటిష్ పాలన లో నుంచి మన పెద్దలు, స్వాతంత్ర సమరయోధులు కొన్ని సంవత్సరాలగా పోరాటం ఫలితంగా మన కి స్వాతంత్ర వచ్చింది అని వారిని ఎప్పటికి మరువకూడదు అని అన్నారు. కార్యక్రమం జరుగుతుండగా అటుగా వాహనంలో పోతున్న ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మత్తు పదార్థలకు దూరంగా ఉంటూ ఆరోగ్యాంగా ఉండాలని కోరుతూ ప్రతి ఒక్కరు దేశభక్తితో ఉండాలని ప్రోత్సహించారు. రాబోయే తరాలకు గుర్తు ఉండేలా ఇలాంటి కార్యక్రమంలు చేయడం అవసరమని యువత దేశం కోసం పోరా డడానికి ఎప్పుడు ముందుండాలని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని తెలుపారు. అనంతరం 80 వ ఆగస్టు 15 జాతీయ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మార్కుట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మహేష్ ,జిల్లా అధికార ప్రతినిధి నవాజ్,టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరసప్ప నాయకులు రాజేంద్ర, ఇషాక్ విలేకరుల అబ్దుల్లా, మోషే, సురేంద్ర నూకల సీను సునీల్ రైమాన్ ప్రసాద్ యువకులు బాబా, నరసింహా నాయుడు,తహెర్, జాఫర్, అసిఫ్,రాంచరణ్,

# అమర వీరుల త్యాగాలు. అరువలేం!..

## దేశఐక్యతను కాపాడు కుందాం!..

## అబ్దుల్ కలాంస్కూల్ కరస్పాండెంట్ ఎం.డి సాదత్!..







**వి.ఆర్.పురం,ఆగష్టు15(ప్రజాజ్యోతిప్రతినిధి)** భారతదేశ స్వాతంత్ర్యశీ కోసం మహాత్మాగాంధీ,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,సర్దార్ వల్లబాయ్ పటేల్,ఎంతోమంది వీరులతమ ప్రాణాలుత్యాగంచేశారని అబ్దుల్ కలాం స్కూల్, కరస్పాండెంట్ ఎం.డి సాదత్,స్పష్టంచేశారు.శనివారం వరరామచంద్రాపురంలోని అబ్దుల్ కలాం,స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్కూల్ ఆవరణలో స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ జాతీయపతాకాన్నిఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ1947 ఆగస్టు 15న మనదేశం బ్రిటిష్ వారి పాలననుండి విముక్తి పొందామని,వివరించారు.మహాత్మా గాంధీ,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,సర్దార్ వల్లభాయ్ పటేల్,వంటిఎంతో మందివీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి పోరాటం వల్లే ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులుపీల్చుకుంటున్నామని,పేర్కొన్నారు.స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడంఎంత కష్టమో, దాన్నికా పాడుకోవడం అంతకంటే ముఖ్యమని దేశఅభివృద్ధికి విద్యార్థులుగా,మనంబాగా చదువుకోవాలని దేశంమనకు ఏమిచ్చిందనికాకుండా,దేశానికి మనం ఏమిచేయ గలమని, ఆలోచించాలని, మనజాతీయ జెండాను గౌరవిద్దామని దేశ ఐక్యతను కాపాడుకుందాంమని ఆయన అన్నారు.అనంతరం విద్యార్థులు ర్యాలీగా ఇందిరా సెంటర్ నుండి రాజీవ్ సెంటర్,వరకు వెళ్ళారు. ఆసెంటర్లోవిద్యార్థులు చేసిన నృత్యాలు,స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, అందరినీఅలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి, ఉపాధ్యా యులురమ్య, లహరి,మీనా, అశ్విని,సుధారాణి, భవాని,కనక, విద్యార్థులతల్లి దండ్రులు మరియు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.


## దేశభక్తిని ఘనంగా సాటి చెప్పిన రంగస్థల కళాకారులు.



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** స్వాతంత్ర దినోత్సవాన్ని స్వరరాగ నాటక కళాసమితి. పామిడి ఆగస్టు . స్థానిక పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశభక్తిని సాటి చెప్పిన కళాకారులు. ఈ సందర్భంగా స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షులు,సంగీతదర్శకుడు, రిటైర్డ్ వైద్యాధికారి అయిన ఎం దేవరాజు మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాలు పాలించారని, వారి పాలనలో భారతీయులు స్వేచ్ఛతనం లేకుండా జీవించారని, వారి ఉక్కు పాదాలకు మ్రగ్గిపోయారని, అలాంటి దుర్భర స్థితి నుంచి ఎందరో మహానీయులు ప్రాణత్యాగాలు, పోరాటాలు, జైలులోనే అంతరించిన వారి త్యాగాల ఫలమే వారి నుంచి విముక్తి చెంది కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అఖిల భారతదేశానికి బ్రిటిష్ వారి నుంచి 1947 ఆగస్టు15న స్వాతంత్రము,స్వేచ్ఛ సార్వభౌమాధికారాలుకల్పించాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎం దేవరాజు, గౌరవాధ్యక్షులు పుంజా కృష్ణారావు, హనుమంతరెడ్డి, నారాయణరెడ్డి, చీమల పెద్ద తిరుపాలు, ప్రతాపరెడ్డి, నాగార్జున, బెస్తసుబ్రమణ్యం, ఓబులేసు, బ్రహ్మయ్య తదితర కళాకారులు పాల్గొని నిత్యం పూజించే అమరవీరులు జాతీయ నాయకులకు ఘన నివాళులర్పించారు.

## బద్వేలు మున్సిపల్ కమిషనర్ కృష్ణకు ఉత్తమ సేవా పురస్కారం..

**మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత!**



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తూ, పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. మున్సిపాలిటీలో ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఆయనను ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. శనివారం జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికపై ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా కమిషనర్ కృష్ణ ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. బద్వేలు పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వేగంగా చేర్చడంలో కమిషనర్ చూపిన చొరవ, అంకితభావాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ ఘన సత్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రముఖ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బద్వేలు మున్సిపాలిటీ కీర్తిని జిల్లా స్థాయిలో నిలబెట్టిన కమిషనర్ కృష్ణకు మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, బద్వేలు పట్టణ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కమిషనర్ కృష్ణ తెలిపారు.

## ఉత్తమ వ్యాఖ్యాతగా డాక్టర్ గంగుల నాగరాజు



**బేతంచెర్ల:ఆగష్టు 15(ప్రజా జ్యోతి)** మండలంలోని మోడల్ స్కూల్ తెలుగు అధ్యాపకులు డాక్టర్ గంగుల నాగరాజు జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. నంద్యాల పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ పథకాల అమలు, పనితీరును విశ్లేషిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యానం సభికులను ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ ధనుంజయ్ సూరజ్, నంద్యాల ఎస్పీ సునీల్ షోరెన్, అడిషనల్ ఎస్పీ బాషాలు డాక్టర్ గంగుల నాగరాజును ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఉత్తమ వ్యవసాయ అధికారిగా విజయ్ కుమార్ రెడ్డికి ప్రశంసా పత్రం



**ేతంచెర్ల:ఆగష్టు15(ప్రజా జ్యోతి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యవసాయ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డికి ఉత్తమ వ్యవసాయ అధికారిగా ప్రశంసా పత్రం లభించింది. నంద్యాల జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా విజయ్ కుమార్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. రైతులకు వ్యవసాయ శాఖ పథకాలను చేరువ చేయడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగా హన కల్పించడం, రైతు లకు అవసరమైన సేవలు అందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డిని పలువురు అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

# గొల్లప్రోలులో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు: ఎంపీడీవో కార్యాలయం, జెడ్పీ బాలికల పాఠశాలలో, మునిసిపల్ కార్యాలయం లో ఘనంగా వేడుకలు







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా సాగుతున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గొల్లప్రోలు లో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు జాతీయ పతాకాలతో ముస్తాబయ్యాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలు స్థానికులను, విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**ఎంపీడీవో కార్యాలయంలో మువ్వన్నెల రెపరెపలు**

గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సైలెంట్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మనం నేడు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువులు ఎందరో మహానుభావుల త్యాగాల ఫలం. దేశ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. వారి ఆశయాలను, ఆదర్శాలను నేటి యువత, రాబోయే తరాలు బాధ్యతగా స్వీకరించి దేశ ప్రగతికి పునరంకితం కావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కార్యాలయానికి వచ్చిన చిన్నారులకు, సిబ్బందికి ఆయన చేతుల మీదుగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

**జెడ్పీ బాలికల పాఠశాలలో దేశభక్తి చాటిన విద్యార్థినులు**

మరోవైపు, గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు , స్థానిక బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థినులు క్రమశిక్షణతో జెండా వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధులు, వీర జవాన్ల త్యాగాలను ఉపాధ్యాయులు, నాయకులు కొనియాడారు. అనంతరం విద్యార్థినులకు దేశభక్తి గీతాల ఆలాపన, వక్తృత్వ, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి: బీజేపీ నాయకులు చిట్టా మధు**

ఈ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు చిట్టా మధు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరంలో మహిళల పాత్ర కూడా ఎంతో కీలకమైందని గుర్తుచేశారు. నేటి సమాజంలో బాలికలు, మహిళలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఉన్నత విద్యావంతులై ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందడుగు వేసినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ అట్టహాసపు వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు, స్థానిక బీజేపీ నాయకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**గొల్లప్రోలు మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

గొల్లప్రోలు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు పురపాలక సంఘం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి వి. చంద్ర మౌలేశ్వరి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశం కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ .. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, దేశాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటుకోవాలని, జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని ఆమె సూచించారు. ప్రత్యేక అధికారి వి. చంద్ర మౌలేశ్వరి మాట్లాడుతూ .. జాతీయ సమైక్యత, ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. జాతీయ జెండా ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని, దానికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. అనంతరం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళా సంఘాలు ప్రతినిధులు, పట్టణ ప్రజలు జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుఇ పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మొగలి బాబ్జి , మొగలి రామ్మూర్తి , బలిరెడ్డి గంగ బాబు , బసా చిట్టి బాబు , పర్ల రాజా , నందేపు రామకృష్ణ , గరగ తాతాజీ , వినుకొండ అమ్మాజీ , మేడిశెట్టి నాగమణి , బిజెపి పట్టణ అధ్యక్షులు చిట్టా మధు, కుర్రు పెత్తనం ,కొసిరెడ్డి బాబురావు , స్వచ్ఛ గొల్లప్రోలు కొసిరెడ్డి రాజా మరియు వారి టీం సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది మేనేజర్ సర్వేశ్వరరావు , అసిస్టెంట్ ఇంజనీర్ ఎమ్ డి అహ్మద్ అలీషా , టౌన్ ప్లానింగ్ అధికారి నీలిమ దీప్తి , సానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ రఘు ప్రసాద్ , ఆర్ ఐ రంగా , ఇతర కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరి బాధ్యత..

**తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు**





**కౌతాళం, ఆగష్ట 15 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఇది అందరి బాధ్యత కావాలని తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు పిలుపునిచ్చారు. శనివారం. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కౌతాళం మండలం ఉప్పర హాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ పాఠశాలల్లో మొక్కలు నాటేందుకు సాయిబాబు తనవంతుగా వెయ్యి ముక్కలను అందజేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విద్యార్థుల, ఉపాధ్యాయుల గ్రామస్తుల సహకారంతో చేపట్టారు. తన వంతుగా ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలకు సహాయ, సహకారాలు సాయిబాబు అందిస్తున్నట్టు ఆయన సేవా భావాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్.ఎం. భాగ్యమ్మ ,పాఠశాల ఉపాధ్యాయులు సంగమేశ్ , ఆర్.ఎల్.ఎన్. ప్రసాద్,మంజుల, విజయలక్ష్మి , శోభాలత,ఉచప్ప, ప్రావళిక , ఎస్ఎంసీ చైర్మన్ కె.మల్లి,మాజీ ప్రెసిడెంట్ , ఈరన్న ,టీడీపీ లీడర్ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బేతంచెర్ల:ఆగస్టు15(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగమణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫజల్ రహిమాన్, బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ హరి ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ బాబు జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మద్దిలేటిస్వామి ఆలయంలో ఆలయ ఈవో రామాంజ నేయులు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీ మధుసూదన్ రెడ్డి, ఏఈ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలతో పాటు స్కౌట్ వేషధారణలో నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు దేశభక్తిని చాటుతూ పలు సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం లో కమిషనర్ హరి ప్రసాద్, చైర్మన్ చలం రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సైనికులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పట్టణ పరిశుభ్రతకు విశేషంగా సేవలందిస్తున్న నగర పంచాయతీ సిబ్బందిని సన్మానించి అభినందించారు. ఆర్ఎస్ రంగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచా యతీ డెవలప్ మెంట్ అధికారి దాసరి సుధీర్ నంద కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, శ్రీ మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.



# దేశ అభివృద్ధి ,సంక్షేమం లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం

**– స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి**

**– ఆమదాలవలస లో 80 వ స్వాతంత్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్ :**ఆముదాలవలస పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్.వి.ఎస్ స్కూల్‌తో పాటు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, సంక్షేమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గం లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎస్.వి.ఎస్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోనూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో కూటమి ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం

**....ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి**



**కౌతాళం ఆగస్టు 15 ప్రజాజ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఎరిగేరి సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితమే స్వతంత్రం సిద్ధించిందని వారు పేర్కొన్నారు. ఏరిగేరి సచివాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు అదేవిదంగా భారత స్వతంత్ర కోసం ఎందరో త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యుగేశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు హోటల్ బసవ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం

**....ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి**



**కౌతాళం ఆగస్టు 15 ప్రజాజ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఎరిగేరి సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితమే స్వతంత్రం సిద్ధించిందని వారు పేర్కొన్నారు. ఏరిగేరి సచివాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా భారత స్వతంత్ర కోసం ఎందరో త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యుగేశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు హోటల్ బసవ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**బేతంచెర్ల: ఆగష్టు15,(ప్రజా జ్యోతి)**బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి నాగరాజు, సిపిఐమండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి. దస్తగిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక, సామ్యవాద విలువలు రక్షించుకోవడానికి దేశ ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి బావ ప్రకటన విశ్వాస ఆరాధనలలో స్వేచ్ఛ కాపాడుకోవడానికి. దేశ స్వతంత్రాన్ని సమైక్యతను సార్వభౌమత్యాన్ని సంరక్షించుకోవడానికి మేమంతా పునర్అంకితమవుతాం"మార్పు రావాలి –మార్పు కావాలి" అనే నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను :పాలకులు అనుసరిస్తున్న అనాలోచిత, తిరోగమన విధానాల ను ఎండగట్టేందుకు ప్రజావ్యతిరేక నిర్ణయాలను, మతోన్మాద చర్యలను, ప్రైవేటీకరణ యత్నాలను తిప్పి కొట్టేందుకు ప్రజల, మాన, ప్రాణ, హక్కుల రక్షణ కోసం, శాంతి, సమానత, సామరస్యం పరిరక్షణ కోసం మేము సైతం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సారథ్యంలో కమ్యూనిస్టులుగా ప్రజల తరఫున ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ సీపీఐ మండల నాయకులు మధు, గౌరీ ఉదయ్, శివ, రమేష్,ఖదీర్, గోపి, ధనుంజయ, శివ, హమీద్, మహబూబ్, ఇద్రుస్ భాష, సాయి కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట ఆశ్రమ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి**

**ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు పిలుపు**



నల్లకుంట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ వేడుకలు - హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు.

**ఎటపాక, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నల్లకుంట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యతో పాటు దేశభక్తి, నైతిక విలువలను అలవర్చుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయులు కారం మోహన్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జాతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఉత్తమ సేవలకు అవార్డులు





**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు, 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి సేవా అవార్డులు ప్రదానం చేశారు. రైతు సంక్షేమం, ఉద్యాన పంటల విస్తరణ, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. ఉద్యాన శాఖలో ఉత్తమ సేవలకు గుర్తింపు రైతు సంక్షేమం, ఉద్యాన పంటల విస్తరణతో పాటు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినందుకు పిఠాపురం ఉద్యాన అధికారి వై. సోమ రాజ శేఖర్, దుర్గాడ గ్రామ ఉద్యాన సహాయకురాలు చీకట్ల మైత్రిలకు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్, జిల్లా ఉద్యాన అధికారి టి.వి. సిరిల్ అవార్డులను అందజేశారు.వై. సోమ రాజ శేఖర్ ఆర్కిడ్స్ పాలీహౌస్ సాగు, వరి భూములను ఆయిల్‌పామ్ సాగులోకి మార్చడం, బొప్పాయి, హైబ్రిడ్ కూరగాయలు, డ్రాగన్‌ఫ్రూట్, మామిడి, జీడిమామిడి వంటి ఉద్యాన పంటల విస్తరణకు విశేష కృషి చేశారు. బిందు, తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టారు. ఆధునిక సాగు పద్ధతులు, వాతావరణ అనుకూల సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు. దుర్గాడ గ్రామ ఉద్యాన సహాయకురాలు చీకట్ల మైత్రి రైతు సేవా కేంద్రం ద్వారా ఉద్యాన పంటల విస్తరణకు సేవలందించడంతో పాటు ఎరువుల పంపిణీ, ఈ–క్రాప్ నమోదు, రైతుల దరఖాస్తుల స్వీకరణ, ప్రభుత్వ పథకాల అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణలో సమర్థవంతంగా పనిచేశారు. రైతులకు ఉద్యాన శాఖ సేవలను సకాలంలో అందించడంలో ఉత్తమ పనితీరు కనబరిచారు. చేబ్రోలు పంచాయతీ కార్యదర్శికి అవార్డు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ అరిగే త్రినాధ్కు ఉత్తమ సేవలకు గుర్తింపుగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో సమర్థవంతమైన సేవలు అందించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది.ద్వ మా సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు. గొల్లప్రోలు మండలంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలు అందించిన ఏపీవో .బెజవాడ సత్యనారాయణ, జూనియర్ ఇంజనీర్ డి. రాంజీ, టెక్నికల్ అసిస్టెంట్లు వి. వెంకటేష్, చ. ప్రవీణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ కె. కనక రత్నం, దుర్గాడ ఫీల్డ్ అసిస్టెంట్ ఐ. వీరబాబు, చేబ్రోలు ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్. నారాయణ మూర్తిలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, రైతులు, ప్రజలకు సకాలంలో సేవలు అందించడం, గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న అధికారులు, సిబ్బందిని పలువురు అభినందించారు.



# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**(కంబదూరు ఆగస్టు 15:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**దమండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ బాలకిషన్,ఎంపిడిఓ కార్యాలయంలో జెడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ లోకేష్ కుమార్,ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ , వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాజశేఖర్,లు 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ బాలకిషన్,ఎస్ఐ లోకేష్ కుమార్, జెడ్పీటీసీ గుద్దెళ్ళ నాగ రాజు లు మాట్లాడుతూ 2 శతాబ్దాల పాటు మన దేశాన్ని తెల్లదొరల పాలించిన బానిస బతుకు కు, ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి,వీరోచిత పోరాటాల ఫలితమే నేడు మనమందరం స్వేచ్ఛాయుత వాతా వరణంలో జీవితాన్ని గడుపుతున్నామని వారు అన్నారు భిన్నత్వంలో ఏకత్వం అన్న నినాదాన్ని పుణికి పుచ్చుకుని కులాల, మతాల, రాజకీయాలకతీతంగా మనప్రాంతాన్ని, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు గుర్తు చేశారు.నాటి నాయకులు నిస్వార్థ చింతనతో దేశానికి సేవ చేశారని,ఆ మహనీయులు దేశానికి అందించిన సేవలను స్మరిస్తూ,వారి ఆశయాల సాధన దిశగా నేటి యువత ముందుకు వెళ్లాలని వారు సందేశమిచ్చారు.దేశ ప్రగతి సాధించాలంటే ప్రతి ఒక్కరు విద్యా వంతుడిగా తయారు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖలలోని సిబ్బంది పాల్గొన్నారు.




# అమర వీరుల త్యాగాలు అరువలేం!..





**దేశఐక్యతను కాపాడు కుందాం!..**

**అబ్దుల్ కలాంస్కూల్ కరస్పాండెంట్ ఎం.డి సాదత్!..**

**వి.ఆర్.పురం,ఆగస్టు15(ప్రజాజ్యోతి ప్రతినిధి)**భారతదేశ స్వాతంత్ర్యశీ కోసం మహాత్మాగాంధీ,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,సర్దార్ వల్లబాయ్ పటేల్,ఎంతోమంది వీరులతమ ప్రాణాలుత్యాగంచేశారని అబ్దుల్ కలాం స్కూల్,కరస్పాండెంట్ ఎం.డి సాదత్,స్పష్టంచేశారు.శనివారం వరరామచంద్రాపురం లోని అబ్దుల్ కలాం,స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్కూల్ ఆవరణలో స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ 1947 ఆగస్టు 15న మనదేశం బ్రిటిష్ వారి పాలన నుండి విముక్తి పొందామని,వివరించారు.మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,సర్దార్ వల్లభాయ్ పటేల్, వంటిఎంతో మందివీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి పోరాటం వల్లే ఈరోజు మనం స్వేచ్ఛా వాయువు లుపీల్చుకుంటున్నామని,పేర్కొన్నారు.స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడం ఎంత కష్టమో, దాన్నికాపాడుకోవడం అంతకంటే ముఖ్యమని దేశఅభివృద్ధికి విద్యార్థులుగా,మనంబాగా చదువుకోవాలని దేశంమనకు ఏమిచ్చిందనికాకుండా,దేశానికి మనం ఏమిచ్చేయగలమని,ఆలోచించాలని,మనజాతీయ జెం డాను గౌరవిద్దామని దేశ ఐక్యతను కాపాడుకుందాంమని ఆయన అన్నారు అనంతరం విద్యార్థులు ర్యాలీగా ఇంది రాసెంటర్ నుండి రాజీవ్ సెంటర్,వరకు వెళ్ళారు. ఆసెంటర్లోవిద్యార్థులు చేసిన నృత్యాలు,స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ మాదిరెడ్డిరామలక్ష్మి, ఉపాధ్యాయు లురమ్య, లహరి, మీనా, అశ్విని, సుధారాణి, భవాని,కనక,విద్యార్థులతల్లిదండ్రులు మరియు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ శంఖవరం సీడీపీవో వెంకటలక్ష్మికి ఉత్తమ సేవా పురస్కారం

**--జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతులుల్ మీదుగా ప్రదానం**

**-- అభినందనలు తెలిపిన ప్రత్తిపాడు సిడిపివో పద్మావతి**

**కాకినాడ జిల్లా ఆగస్టు 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో ఐసిడిఎస్ శంఖవరం సీడీపీవో పర్వత వెంకటలక్ష్మికి ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎన్ హరేంధిర ప్రసాద్,జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు.ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ,చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు అందుతున్న సేవల పర్యవేక్షణ,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వెంకటలక్ష్మి చూపిన సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేశారు.అదేవిధంగా ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఏలూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కె శ్రీదేవి పద్మావతికి కూడా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు.వెంకటలక్ష్మితో పాటు అంగన్వాడీ టీచర్ శ్రీదేవి పద్మావతిని కూడా అధికారులు అవార్డుతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు సెక్టార్ సీడీపీవో పద్మావతి,అంగన్వాడీ సిబ్బంది వెంకటలక్ష్మి,శ్రీదేవి పద్మావతిని అభినందించారు. అంగన్వాడీ వ్యవస్థ ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో వీరిద్దరూ



చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం అంగన్వాడీ సిబ్బందికి మరింత స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

## బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరియు ప్రజల భద్రతలో ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై జయ రాములు ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు బీరువా అందజేత

**--పలివెల వెంకటేష్ చేతుల మీదుగా బొట్టా సురేష్ అందజేత**



**కాకినాడ జిల్లా ఆగస్టు 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం మండలం సిరాయవరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు బొట్టా సురేష్ తన సొంత ఖర్చులతో పాఠశాల అవసరాల కోసం బీరువాను అందజేశారు.జనసేన పార్టీ ఏలేశ్వరం మండల ఉపాధ్యక్షుడు పలివెల వెంకటేష్ చేతుల మీదుగా బీరువాను పాఠశాల సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,స్కూల్ చైర్మన్ మొల్లి కృష్ణ,ఈపి పెద్దరాజు,పలివెల వాసు,బత్తుల గోపి,ఈపి స్వామి,మోరుకుర్తి రాజా,కూటమి నాయకులు,రాయవరం యువత పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ నిధులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** సీఎంఆర్ఎఫ్ నిధులు పేదలకు ఆర్థిక భరోసా అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరై బాధితులకు ఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకున్న వారికి పేదవారి కుటుంబానికి పెద్ద కొడుకుల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అలాగే గుంతకల్లు నియోజకవర్గం దాదాపు 2 సంవత్సరాలలో 1015 మందికి గాను 6 కోట్ల 36 లక్షల 72 వేల రూపాయ లు అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు దాదాపుగా 38,39 విడుదల లో 52 మంది గాను 31,30,950 రూపాయలు నిరుపేద కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పత్తి హిమబిందు, టిడిపి నాయకులు అంజి, అంజలి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## గుంతకల్లు లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** శనివారం గుమ్మనూరు జయరాం ఆయన క్యాంపు కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేం దుకు వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి నేరుగా పరిష్కరిం చడం లేదా దీర్ఘకాలిక సమస్యలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. అలాగే మనమందరము కలిసిక ట్టుగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను గెలిపించుకుని గుంతకల్లు నియోజకవర్గం నుండి నారా చంద్రబాబు నాయుడు కి బహుమతిగా ఇవ్వాలని, అందుకోసం ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో కూటమి నాయకులందరూ కలిసి కట్టుగా పోరాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దువ్వూరు లో...ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దువ్వూరు, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. దువ్వూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో తహసీల్దార్ సునీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జవహర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ధనుంజయుడు, తమ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల వ్యాప్తంగా పలు శాఖల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# గుంతకల్లులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ కార్యాలయం లో ఏడీ నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు డి--2 సెక్షన్ ఈఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం జరిగింది. తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తాసిల్దార్ రమాదేవి జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గుంతకల్లు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దేవదాస్ జాతీయ జెండాను ఎగురవేసి 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు ఆవోపా ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జాతీయ జెండా ఎగరవేసి 80వ స్వాసంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమర పోరాటంలో ఆత్మ బలిదానాలు చేసిన వారి గురించి అందరికీ తెలియజేసి, స్వాతంత్ర సమరయోధుల ఆత్మ శాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళు లర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆవోప అధ్యక్షులు ధారా రామ్మోహన్, కార్యదర్శి కొప్పరపు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అవొపా నాయకులు మిట్ట లోకేంద్రనాథ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కృపాకర్, కోశాధికారి మేడం వెంకటేశ్వర్లు ఇతర అవోపా మరియు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొనడం జరిగింది.గుంతకల్లు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నడుమ నైరుతి రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం నేరుతి రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయో ధులు, జాతి మహనీయుల త్యాగాలను, సేవలను స్ఫూర్తితోనే నేటి భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ, మండల నాయకు లు, కార్యకర్తలు, అభిమాను లు పెద్ద



ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.సిపిఎం కార్యాలయంలో గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హంపిరెడ్డి భవన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను సమానంగా పంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గిలి రమేష్,, సురేంద్ర, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, షాషు, రామనాయక్, తిమ్మప్ప, ఉలిగప్ప,వంశీ, రాము, ఈరన్న, డానియల్, సుగుణ ప్రమీల, రాణి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ఏపీ జర్నలిస్టుల పరిరక్షణ సమితి ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**డోన్( ప్రజా జ్యోతి )ఆగస్టు 15,** నంద్యాల జిల్లాడోన్ పట్టణం లోని జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్బులో(పెన్షనర్స్ భవనం) పై80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు,రాష్ట్ర అధ్యక్షుడు శివరామయ్య ఆచారి, డోన్ నియోజక వర్గ అధ్యక్షుడు వి.నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు జెండా అనంతరం జాతీయ గీతాన్ని పరిరక్షణ సమితి జర్నలిస్టులు ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శివరామయ్య ఆచారి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాలు, స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి భావంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జర్నలిస్టుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం ఎంతో గర్వంగా ఉంద న్నారు.డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు వి. నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల గురించి వివరంగా తెలిపారు ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశం,సమితి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియ న్ను మరింత బలోపేతం చేయడం, సభ్యుల సమస్యలను తెలుసుకోవడం, జర్నలిస్టులకు అవసరమైన సహకారం అందించడం తదితర అంశాలపై చర్చించారు. త్వరలోనే డోన్ నియోజకవర్గ స్థాయిలో యూనియన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.అలాగే నియోజకవర్గంలోని



జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పాత్రికేయుల సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. జర్నలిస్టుల ఐక్యతే వారి హక్కుల పరిరక్షణకు బలమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జె. విజయ్, సహాయ కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి జయకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగన్న గౌడ్, యాగంటి, నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్, కోశాధికారి( ట్రెజరీ) ఎ,శ్రీనివాసులుయాదవ్,, పాత్రికేయులు విక్రమ్, మధు, ప్రవీణ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**తాళ్లపూడి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి న్యూస్** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తాళ్లపూడి మండలంలో అత్యంత ఉత్సాహంగా, దేశభక్తి నినాదాల మధ్య ఘనంగా నిర్వహించారు మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ నందు ఎస్సై టి. రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాంటిస్సోరి స్కూల్ నందు ప్రిన్సిపల్ వీవీ అనీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిష్ మాట్లాడుతూ, "స్వాతంత్ర్యం అనేది ఎంతో మంది మహానుభావుల త్యాగఫలం అని అన్నారు .విద్యార్థులు ఉన్నత విలువలతో, క్రమశిక్షణతో చదివి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దేశాభివృద్ధికి తోడ్పడాలి" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులు చే పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.తాడిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత దేశ సేవకు



ముందుకు రావాలని పిలుపునిచ్చారు .కొవ్వూరు మండలం, ధర్మవరం గ్రామంలోని స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. క్రమశిక్షణ, నాణ్యమైన విద్య, నైతిక విలువలు మరియు విద్యార్థుల సమగ్ర వికాసానికి చిరునామాగా నిలిచిన స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఈ వేడుకలు విశేషంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు ప్రిన్సిపల్ పద్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణరాజు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు



విద్యలోనే కాకుండా మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను దుశ్శాలువాలతో సత్కరించగా, యూకేజీ నుంచి 9వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫీజు రాయితీలు ప్రకటించి వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.చివరిగా అతిథులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పేకాటస్థావరంపై దాడి!..

**ఐదుగురి అరెస్టు!..**

**నగదు స్వాధీనం!..**


**ఎస్సై ఎస్.డి సాధిక్!..**

**వి.ఆర్.పురం,ఆగస్టు 15(ప్రజాజ్యోతి)** పేకాట స్థావరం పై, దాడి చేడి, ఐదుగురు పేకాట రాయుళ్లను,అదుపులోకి తీసుకొని,చట్టపరమైనచర్యలు తీసుకుంటామని, వరరామచంద్రాపురం, ఎస్సై ఎస్.డి సాధిక్,హెచ్చరించారు.శనివారం,వరరామచంద్రాపురం,పోలీస్ స్టేషన్, పరిధిలోని వడిగూడెం గ్రామంలో శివాలయంకు దగ్గరలో సాయంత్రం పేకాట ఆడుతున్న మొత్తం 5 గురుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, వివరించారు. మరికొంత మంది అక్కడి నుండి పారిపోయారని ,మొత్తం 52 పేక ముక్కలు,మరియు 27800/- నగదును స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. పేకాట రాయుళ్ళపై కేసు నమోదు చేసి,చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మీడియాకు ప్రెస్ నోట్ విడుదలచేశారు.



## ఓవర్‌స్పీడ్‌తో చెట్టును ఢీకొన్న ఆటో..డ్రైవర్ మృతి

**డొంకరాయి--మంగంపాడు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురికి స్వల్ప గాయాలు**





**డొంకరాయి: ఆగస్టు 15 ప్రజాజ్యోతి** డొంకరాయి నుంచి మంగంపాడు వెళ్లే మార్గంలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. డొంకరాయి ఔట్‌స్కర్ట్స్‌లోని కల్వర్టు సమీపంలో వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో డ్రైవర్ కిషోర్ (35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న మరో నలుగురికి స్వల్ప గాయాలు కావడంతో వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఆస్పత్రికి తరలించారు. డొంకరాయి ఎస్సై చరణ్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్రాడ జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెంకే జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారికి నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.చిత్రాడ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కుమారి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దేశిరెడ్డి సతీష్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు, పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థిని అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా చిత్రాడ గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరింత పట్టుదలతో కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మండలం జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ నిమ్మన దుర్గబాబు, చిత్రాడ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు నంద్యాల జాన్, చిత్రాడ నీటి సంఘం అధ్యక్షుడు బసవ నాగసత్తులు, కాకినాడ జిల్లా బీజేపీ యువత మోర్చా ప్రధాన కార్యదర్శి లచ్చబాబు, మాజీ సర్పంచ్ కొత్తలూరు సునీత, ఎంపీటీసీ దూలపల్లి రత్నం, మాజీ వైస్ ప్రెసిడెంట్ బసవ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.జనసేన గ్రామ కమిటీ బూత్, వార్డు ఇన్‌చార్జులు కుక్కల బాబు, బసవ గోపి, బావిశెట్టి నందీశ్వరరావు, కోల శ్రీను, కొట్టేలా పండు, నాయుడు మణికంఠ, ప్రగాఢ సాయి, కోన శ్రీను, లక్ష్మణరావు, పాలూరి మణి, ఆకుల దుర్గ, బసవ దొంగబాబు, పేర్నిడి వెంకట్రావుతో పాటు కూటమి ప్రభుత్వ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యేకు వినతి



**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో గల ఇందిరమ్మ కాలనీ నందు ఉన్న శ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ప్రాథమిక పాఠశాల నందు ప్రస్తుతం విద్యాసంవత్సరానికి 200 మంది విద్యార్థులు చదువుతు న్నారు పాఠశాలలో విద్యార్థులకు బోధన చేయుటకు కేవలం ముగ్గురు టీచర్స్ మాత్రమే ఉన్నారు. టీచర్స్ లేని కారణంగా చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వేరే పాఠశాలలకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కావున విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఇంకా ముగ్గురు టీచర్స్ ను పాఠశాలకు డీఈవో, ఎంఈఓ తో మాట్లాడి ఉపాధ్యాయు లను ఎన్టీఆర్ పాఠశాలకు నియమించవలసిందిగా కాలనీ ప్రజల తరఫున సురేంద్ర కోరుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి డీఈవో, ఎంఈఓ తో మాట్లాడి త్వరలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## మహనీయుల త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలి-ఎమ్మెల్యే సత్యప్రభ

**--80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ**

**--ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**--స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి**

**--దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**--చిన్నారులకు స్వీట్లు పంపిణీ**



**కాకినాడ జిల్లా ఆగస్టు 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మహనీయుల త్యాగాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.తొలుత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గాంధీ,నెహ్రూ, అంబేద్కర్,నేతాజీ,పటేల్,అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ వంటి మహనీయులు స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు మరపురానివన్నారు. వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త మేడిశెట్టి బాబీ,ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, ఎంఈవో వి రాజబాబు,ఏపీఎం వెంకట్,కూటమి నాయకులు యాళ్ల జగదీష్,వెలుగుల నాని,మంతెన వెంకటరమణ,యర్రాబత్తుల గోవిందు నాయుడు, బొల్లు కొండబాబు,మండల పరిషత్ పరిపాలన అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,